REGD. NO. 40 A. విడిప్రతి 13 నయాపైసలు 2-8-57 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 29 : మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 31

## హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

బెజవాడ గోపాలరెడ్డి గారు సంజీవరెడ్డి మంత్రివర్గంలో చేరినప్పుడు చాలా మందికి ఆశ్చర్యం కలిగింది. ఆవార్త ఏదో వింతగానే కనబడింది. నిజానికి గోపాలరెడ్డి గారికీ, సంజీవరెడ్డి గారికి ఎందులోనూ పోలిక లేదు. వ్యక్తిగత యోగ్యత, మేధా సంపన్నత, అనుభవం అభిరుచులు, స్వభావం ఏ దృష్టితో చూచినా ఉభయుల్లో తారతమ్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది. పూర్వకాలం వ్యతిరేకోద్యమంలో సన్నిహితులైన వీరిద్దరూ, ఆంధ్రకాంగ్రెసు రాజకీయాల్లో ఆంధ్రకేసరి చిహ్నమాత్రంగానే మిగిలిపోయినప్పుడు, వీరిద్దరికీ విభేదాలు వచ్చాయంటే ఆశ్చర్యపడవలసిందేమీ లేకపోయింది. గోపాలరెడ్డి గారు కాంగ్రెసుపార్టీలోను, మంత్రివర్గంలోను చాలా చిక్కులను ఆటంకాలను ఎదుర్కొనవలసి వచ్చింది. గోపాలరెడ్డిగారిస్థానే ఆంధ్రకాంగ్రెసు సంఘాధ్యక్షతకు ఎవరిని ఎన్నుకోవాలన్న విషయమై వీరుభయులమధ్య జరిగిన వివాదంకూడా మనకు తెలిసిందే. వీరి పరస్పర వ్యతిరేకత ఆంధ్రప్రదేశ కాంగ్రెసు శాసన సభ పార్టీ నాయకత్వానికి కర్నూలులో పోటీకికూడా దారితీసింది. ఈ భూమికలో చూస్తే గోపాలరెడ్డిగారు సంజీవరెడ్డి మంత్రివర్గంలో చేరడం ఎంత ఆశ్చర్యకరమైనదో స్పష్టపడుతున్నది. ఇందుకోసం రెండు అంశాలు తోడ్పడ్డాయని భావించవచ్చును. ఒకటి గోపాలరెడ్డిగారు కాకలుతీరిన రాజకీయవేత్త, అనుభవశాలియైన పరిపాలకుడు. అయినా ఆయన ఎన్నడూ ముఠాబందీలకు అలవాటుపడిన మనిషికాదు. అది ఆయన స్వభావానికే విరుద్ధం. అంటే ఆయనకు పదవీకాంక్ష (ambition) లేదనికాదు. కాని ఆ కాంక్ష తీరినతరువాత దానికే అంటిపెట్టుకొని ఉండాలనే తహతహ ఆయనలో స్వభావరీత్యా ఉండదు. ఇది ఇందుకు పూర్తిగా వ్యతిరేకమైన స్వభావంకల సంజీవరెడ్డిగారికి ఎంతో తోడ్పడింది. తనమేధస్సుకుకల పరిమితులు తెలిసిన ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి మొదటినుంచి గోపాలరెడ్డిగారిని తమ పక్షంచేసుకోడానికి నిజంగా చిత్తశుద్ధితోనే ఎంతో కృషిచేశారు. కృతకృత్యులైనారుకూడా. ఈనాడు వాస్తవంలో ఆంధ్రకాంగ్రెసు రాజకీయాల్లో కలిసివున్న వీరిద్దరికీ గమనించదగినంత వ్యతిరేకత లేదు. ఈ ప్రయోజనాన్ని ముందుగానే వూహించగలిగిన సంజీవరెడ్డిగారు తమ 'పెద్దన్న' గారైన గోపాలరెడ్డిగారిని ఉస్మానియా విశ్వవిద్యాలయ వుపాధ్యక్షుడు కానీయలేదు, వారు మంత్రివర్గంలో చేరకవరకు విశ్రమించలేదు. మంత్రివర్గంలోకి గోపాలరెడ్డిగారిని తీసుకున్నా, ఢిల్లీలో తనను బలపరుస్తూ తన ప్రభుత్వ సమస్యలగూర్చి కేంద్రనాయకులకు నచ్చచెప్పి తగిన మద్దతును సాధించగల వ్యక్తిగా గోపాలరెడ్డిగారు తమకు తోడ్పడాలని శ్రీ సంజీవరెడ్డిగారి కోరిక. ఇలాంటి వ్యక్తి అవసరం సంజీవరెడ్డిగారికి ముఖ్యంగా నేటి పరిస్థితుల్లో ఎంతగా అవసరమో వేరుగా చెప్పనక్కరలేదు. కాని రాష్ట్రరాజకీయాల్లోనే మరికొన్నాళ్లు ప్రముఖ పాత్ర వహించాలన్న గోపాలరెడ్డిగారి ఆకాంక్ష ఇందుకు అడ్డు తగిలింది. "మీరు కేంద్రంవిషయం శ్రద్ధవహిస్తే, రాష్ట్ర రాజకీయాలను కట్టుదిట్టంచేసి ఎవరికి బాధలేకుండా చేయగలన"ని శ్రీ సంజీవరెడ్డిగారు మొదటి నుంచీ చెబుతున్నట్టు తెలిసింది. ఇప్పుడు శ్రీ గోపాలరెడ్డిగారికికూడా ఇంకా రాష్ట్ర మంత్రివర్గంలో వుండడం అంతగా ఇష్టం వున్నట్టు కనపడదు. అసలు ఆయన చేరినప్పుడే కొందరు అంతరంగికులతో రాష్ట్ర రాజకీయాలు చల్లగా సాఫీగా జరిగిపోతున్న సమయంచూచి, చప్పుడుకాకుండా తప్పుకుంటానని చెప్పారని వినికిడి. ఆసమయం ఆసన్నమైనట్టనిపించింది. ఆయన రాజీనామా వార్త ఒకటి రెండు పత్రికలలో పడేసరికి శ్రీ గోపాలరెడ్డి స్వయంగా వాటిని ఖండించారు. "నాకు, ముఖ్యమంత్రికి ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవు. రాజీనామా పెట్టడం అనే సమస్యే లేదు. మీ రావార్తను ఖండించవచ్చు"నని ఆయన ఒక స్థానిక వార్తా పత్రికకు చెప్పారు. దీనికికూడా రాజకీయవేత్తలు అప్పుడప్పుడు అవసరాన్నిబట్టి చేసే ప్రకటనల్లో ఒకటిగా భావిస్తే అంత పొరపాటుచేసిన వారం కామనుకుంటాను. ఐయినా గోపాలరెడ్డిగారు వచ్చేసంవత్సరం మార్చివరకు రాష్ట్ర మంత్రివర్గంలో వుండడం ఖాయమేనని రూఢిగా తెలుస్తున్నది. ఆ తరువాత ఆయన (శ్రీ సంజీవరెడ్డిగారి కోరికప్రకారం) రాజ్యసభకు పోటీ చేయవచ్చును. అప్పటికి రాజ్యసభలో ఆంధ్ర స్థానాలు కొన్ని ఖాళీ అవుతాయి.

రాష్ట్ర ఆర్థిక రాజకీయాలు క్షుణ్ణంగా తెలిసిన గోపాలరెడ్డిగారు కేంద్రప్రభుత్వంలో చేరడం సంభవిస్తే, రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది. శ్రీ సంజీవరెడ్డిగారు ఇలాంటి సుసంఘటనను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తారు. వారికి ఆచార్యరంగాగానీ, ప్రస్తుతసభ్యులలో మరెవ్వరుగానీ కేంద్ర ప్రభుత్వంలో చేరడం అంతగా ఇష్టంలేదనేది అందరికీ తెలిసిన విషయం. వారెవరైనా కేంద్ర ప్రభుత్వంలోచేరి ఆ పలుకుబడితో రాష్ట్ర రాజకీయాల్లో వేలుపెడ్తారేమోనని ఆయన భయం. కానీ అలాంటి భయాలేమీ శ్రీ గోపాలరెడ్డి గారినిగురించి వుండనవసరంలేదని ఆర్థికమంత్రి స్వభావం బాగా తెలిసిన ముఖ్యమంత్రికి ఎవరూ చెప్పనక్కరలేదు.

## శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మార్చివరకు రాష్ట్ర మంత్రివర్గంలో వుండడం ఖాయం

ఈ దృష్టితోచూస్తే శ్రీ గోపాలరెడ్డి రాజీనామాకు, అది యిప్పుడు జరిగినప్పుడు, రాజకీయ కారణాలేవైనా వుంటాయేమోనని వెతకనక్కరలేదు. అది కేవలం వ్యక్తిగత సమస్యగానే పరిగణించవచ్చును. రాజకీయాల్లో ఆయన స్థానం, వైఖరి అలాంటివి.

## జిల్లాబోర్డులు

ప్రత్యక్ష ఎన్నికల ద్వారానే జిల్లా బోర్డులను పునర్నిర్మించుటకే శాసన సభ కాంగ్రెస్‌పార్టీ నిర్ణయించిందట. కాంగ్రెసుకు, అందులో సంజీవరెడ్డి వర్గానికి ఈ ఎన్నికలు లాభకారి కాగలవో లేక తీరని నష్టాన్నే చేకూర్చ గలవో చూడవలసివుంది.

## ఒంగోలు ఉపఎన్నిక

ఆగస్టు 25 తేది జరుగనున్న ఈ వుపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా గుండ్లపల్లి ఆదినారాయణగారు నామినేషన్ వేశారు. పిదుగాళ ప్రకాశం పంతులుగారి కోడలుతోకలిపి ఆరు మంది స్వతంత్రులు వేశారు. 5తేదిన గాని నిఖరంగా ఎవరెవరు పోటీచేసేది తెలియదు.


రాఘవరపు శంకరయ్య & సన్స్

EXPERTS IN SILKS

ట్రంకురోడ్డు (టెలిఫోన్ : 138) నెల్లూరు

# వనవాస సన్నాహము

సీత తన మగని మాటలను సావధాన మనస్కయై ఆలకించి హృదయము దహించుకొని పోగా ప్రణయకోపముతో భర్తనుగాంచి "ఆర్యపుత్రా! మీరు చక్కగా నిర్ణయించినారు. ఇంతకుమున్నెన్నడు నన్ను మీరింత చులకనచేసి మాటాడియుండుటను వినియుండలేదు. ఓ ధర్మాత్మా! మీ మాటలు అబలనైన నాకే ఎవ్వగింపు కలిగించుచున్నవి. ఈనాటి మీ ప్రసంగమును బట్టి భార్యకు భర్తకు ఏలాటి సంబంధము లేనట్లు కనబడుచున్నది. ఇది యెట్టి సిద్ధాంతము కాబోలు. జగమున తల్లిదండ్రులు, తోబుట్టువులు, కొడుకులు, కోడండ్రు ఎవరి పుణ్య పాపఫలములను వారే స్వయముగా అనుభవించుచున్నారు. కాని భార్యయొక్కతె మాత్రమే తన భర్త పుణ్య పాపరూపములైన కర్మఫలముల ననుభవించును. ఇహపరలోకముల రెండింటియందు పతికి పతి యొక్కడే గతి. శ్రీరామునికి అడవులకు పొమ్మని ఆనతిచ్చిన, అది భార్యయగు సీతకు కూడ వర్తించును గదా? దేవా! మీరు ఘోరారణ్యముల సాగిపోవుచున్నపుడు నేను మీకు ముందుగా నడచి మార్గమునందు దర్భ ముండ్లను అణగద్రొక్కి, కఠినమైన భూమిని మీ సుకుమారపాదములకు మృదువుగా చేసెదను. నాది మొండిపట్టుదలగా భావించి మీ మాటను మీరుచున్నానని కోపపడవలదు. నా తల్లిదండ్రులు ధర్మమును గూర్చిన సమస్తవిషయములను నాకు బోధించినారు. భార్యాభర్తల పర్యావస్థలయందు భర్తను అనుసరించుచు వారి అడుగుజాడలలో మెలంగవలయును. ఇది స్త్రీలకు ముఖ్యధర్మము. కాని ఈనాడు మీరు బోధించినది నా తల్లిదండ్రులు నేర్పిన బోధనకు పూర్తిగా వ్యతిరేకముగా నున్నది. ఈ దినము మీరు అడవులకు పయనమైన నేనుకూడ ఇప్పుడే మీ వెంట వచ్చెదను. నాథా! నా రాకను నిరాకరించుట మీకు భావ్యముకాదు. నేను ఘోరారణ్యములో జీవింపలేనని మీరు చింతింపవలదు. క్రూరమృగములుండు అరణ్యములోనైనను నేను నిర్విచారముగా జీవింపగలను. మీ వెంట నుంటియుండుటయే నాకు పరమసంతోషము. దయచేసి మీరు ఇక్కడనుండి పొమ్మని నిర్బంధింపవలదు. మీరు లేకుండ నాకు త్రైలోకాధిపత్యము నొసంగినను నేను ఒప్పుకొనజాలను. మీరు నేనిట్టి ఆటంకములను కలిగింపను. నియమముతో బ్రహ్మచారిణినై పతివ్రతనై వర్తించెదను. మీతోబాటు ఫల కందమూలములనే సేవించెదను. మీ వెంటనుండే నేను నిర్భయముగా వనములందు మహా పర్వతములు, దివ్యనదుల సౌందర్యమును వీక్షించుచు, హాయిగా విహరించెదను. పక్షిసంతానములతోను, పూలవనములలోను సంచరించుచు నియమబద్ధురాలనై త్రికాలములలో స్నానమాచరించుచు నిత్య దైవారాధనను గావించుకొనుచు నా కాలము పరమసంతోషముతో గడిపెదను. మీరు లేకుండ నేను స్వర్గలోకములోకూడ ఉండను. మీ వియోగములో నేనొక్కక్షణమైన జీవింపజాలను.




నన్ను మీ వెంట తప్పక తీసికొనిపోగలందులకు వేడుకొనుచున్నాను. స్వామీ! నన్ను కనికరింపుము. నన్నీ సమయమున త్యజింపవలదు." అని భోరుభోరున ఏడ్చెను.

శ్రీరాముని కేమాత్రము సీతను తనతోబాటు అరణ్యముపాలు గావించుటకు మనస్కరింపలేదు. దీర్ఘాలోచనాపరుడై అతడు సీతతో ఘోరారణ్యముల జీవితములు ఆమె యూహించినంత సులభముకాదని, మహాదుర్లభమని, అనేకకష్టములు, అపాయములతో గూడినదని ఆమె సుకుమారజీవితమునకు తగినదికాదని పెక్కువిధములు బోధించుచు "ఓ జానకీ! నాతో వచ్చుటకు వీలులేదు." అని కఠినముగా పలికెను. సీత మిక్కిలి దిగులు పడి కన్నీరు కార్చుచు, "దేవా! సింహములు, పులులు, క్రూరమృగములు, చమరములు, ఘోరసర్పములు మొదలగునవి ఇంతకుమున్ను మీవంటి అమానుష రూపమును జూచి యెరుగవు కాన మిమ్ము గాంచినంతనే అవి యన్నియు బెదిరి పరుగిడును. మీ వెంట నుండు నాకేమి భయముండదు. ఇక ఎండ, వాన, గాలి, ఆకలి, దప్పులనుగూర్చి మీరేమి చింతింపవలదు. ఆవియన్నియు సంతోషముతో సహించెదను. ఈతరుణమున నన్ను విడిచి పుచ్చిన నాప్రాణము నాకాయమున నుండదు. ఓ రామచంద్రా! నేను మిథిలాపురమున నుండగా బ్రాహ్మణోత్తములు జ్యోతిశ్శాస్త్రవేత్తలు నేను కొంతకాలము అరణ్యవాసము చేయవలసి వచ్చునని మా తల్లికిచెప్పియుండిరి. అదియథార్థము కానున్నది. నేను ఒంటరిగా వనవాసము చేయుట అసంభవము. ఇప్పుడు దైవికముగా మీరు వనవాసము చేయవలసి వచ్చెను. కనుక నాకుకూడ సంభవమైనది. ఇంద్రియనిగ్రహము లేనివారికి వనవాసము కష్టతరముగాని జితేంద్రియులమైన మీకు, నాకుగాదు. నేనెప్పటినుండియో వనవాసమునందు ఆపేక్ష కలిగియుంటిని. కరుణించి నన్ను విడిచిపోవలదు." అని దృఢనిశ్చయురాలై పలికెను.

అట్లు సీతాదేవి శ్రీరాముడు ఎంత బుజ్జగించినను వినక పదింపది వేడుకొనుటచే మహాసాధ్వియైన ఆమెను తన వెంట వనవాసమునకు గొనిపోవుటకు శ్రీరాముడు ఇచ్చగించెను. అంత సీత యమందానందముతో బ్రాహ్మణులకు దానములొసగి, పేదలను పిలిపించి స్వీయాభరణములను, వస్తు వస్త్ర వాహనములను అన్నియు దానముచేసి వనవాసమునకు కావలసినవి సిద్ధపఱచెను. లక్ష్మణుడు అడవులలో భాతృసేవ చేయ సంకల్పించుకొని అన్నగారితో వనవాసమునకు పోవుటకు నిశ్చయించుకొనెను. శ్రీరాముడు అందులకంగీకరించెను. వీరు మువ్వురు వృద్ధమహారాజు నొద్ద సెలవుతీసికొనుటకు రాజభవనమునకు పోవుచుండిరి.

రాజవీథులలోను, ప్రాసాదాగ్రములలోను జనులు సమూహములుగా చేరి చూచుచుండిరి. స్త్రీలు, పురుషులు మిద్దెలనుండి, గవాక్షములనుండి సీతా రామ లక్ష్మణులు కేవలము దరిద్రులవలె పాదచారులై వీథులబడి పోవుచుండు విషాదదృశ్యమును గాంచి విలపించుచుండిరి. వారందరు చింతాక్రాంతులై, ఒకరితో నొకరు "ఆహా! రాజపుత్రుడు శ్రీరామచంద్రుడు ఎట్టిదారుణమునకు లోనయ్యెను. సుకుమారి సుశీలయైన రాజకుమారిని అడవులకు పొమ్మని శాసించుటకు మహారాజున కెట్లు నోరాడెనో కదా! ఆకాశమున సంచరించు పక్షులైనను చూడ వలనుగాని రాజకుమారి సీతను నేడు జనులందఱు చూచుచున్నారు కదా! మహారథములో సుఖాసీనురాలై పోవలసిన సీతాదేవి పాదచారిణియై చనుచున్నది! ఆమె ఇక అడవులలో ఎండకు ఎండుచు, వానకు తడియుచు, చలికి వణకుచు క్షీణింపవలసినదే కదా! ఆహా! ఏమి అద్భుతసంఘటన! ఇట్టి విపరీతమును శాసించుటకు మహారాజునకు పిశాచము పట్టినది కాబోలు! లక్ష్మణునివలె మనముకూడ ఇండ్లు వాకిండ్లను వదలి సర్వము త్యజించి శ్రీరామునితో అడవులకేగెదము. ఏకారణ శ్రీరాముడు నివసించునో ఆ అడవులే మనకు అయోధ్య. ఇప్పటి ఇండ్లన్నియు, శుచి శుభ్రములేక బూజులు పట్టి దుమ్ము కొట్టుకొని పోవును. ఎలుకలకు, పందికొక్కులకు, పాములకు నిలయములగును. మహాతల్లి కైకేయిదేవి ఈ శిథిలమైన అయోధ్యను సంతోషముతో పాలింపగలదు. శ్రీరాముడు నివసించు మహారణ్యము మహానగరమగును. కనుక అరణ్యములో నివసించు క్రూరమృగములు, భయంకరమైన దుష్టపశువులు, మహాసర్పములు, క్రిమికీటకాదు లన్నియు భయముచే పరుగిడి అయోధ్యకు చేరును. అప్పుడే అయోధ్య, మహారణ్యమగును," అని ఈ విధముగా ప్రజలు సంభాషించుకొనుచుండగా శ్రీరాముడు ఆలకించెను. కాని అతని మనంబున ఎట్టి వికారము కన్పడదయ్యె; ఏ విధముగాను చలింపలేదు.

శ్రీరాముడు మదపుటేనుగువలె గంభీరముగా నడచుచు రాజప్రాసాదమునకు చనెను. అచ్చట సింహద్వారమున సుమంత్రుడు అస్థిరూపముతో చింతాక్రాంతుడై ఒకప్రక్క నొరగి కూర్చుండియుండెను. వానిగని శ్రీరాముడు మృదువుగా "నారాకను మహారాజునకు ఎఱింగింపుము" అని చెప్పెను. సుమంతుండు వెంటనే లోనికి చని మహారాజు దురవస్థనుగాంచి ఖిన్నుడయ్యెను. దశరథుండు రాహుగ్రస్తమైన సూర్యునివలెను, భస్మచ్ఛన్నమైన అగ్నిహోత్రునివలెను, నీళ్ళు ఇంకిన తటాకము చొప్పునను కాంతిహీనమయిన దేహముతో, ప్రఖ్యాతిని కోల్పోయిన వాడై అతిఖేదనతో నిట్టూర్పులు విడుచుచు దుఃఖభారముతో పడియుండెను. అట్టి మహారాజును గాంచి సుమంత్రుడు దిగులుచెంది మాటలు తడఁబడుచుండగా చేతులు జోడించి "రాజాధిరాజా! తమ పుత్రుడు శ్రీరామచంద్రుడు ధనాభరణములన్నియు బ్రాహ్మణులకు దానమొసంగి తమ్ము దర్శించి సెలవు పుచ్చుకొని దండకారణ్యమునకు పోవుటకు సీతాలక్ష్మణ సహితముగా ద్వారమున కరుదెంచి యున్నాడు" అని తెలియజేసెను. నృపాలుడు వెంటనే శ్రీరామునిలోపలికి గొనిరమ్మని ఆజ్ఞ యొసగెను. శ్రీరాముడు సీతా లక్ష్మణులవెంటనిడుకొని వచ్చి కొంత దూరమునుండియే మహారాజునకు పాదాభివందనము గావించెను. రామునిగాంచినంతనే శోకసముద్రములో మునిగియున్నరాజు సత్వరముగా పైకిలేచి చేతులు చాపుకొని శ్రీరాముని ఆలింగనము గావించుకొనవలెనని వేగమే పరుగిడి రాముని దాపునకు చేరకయే నేలపై నొరిగి మూర్ఛిల్లెను.

రామలక్ష్మణులు తత్తరపాటుతో పరుగిడి మహారాజును లేవనెత్తి పాన్పుపై కూర్చుండబెట్టిన కొంతతడవునకు తెప్పరిల్లెను. అంత శ్రీరాముడు వినమ్రుడై "మహారాజా! మేము దండకారణ్యమునకు పోవుటకై తమయొద్ద సెలవు తీసికొనుటకు వచ్చితిమి.

—తరువాయి 11 వ పేజీలో

వసంతకుసుమాకరం
మధుమేహము (Diabetes)
అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
★
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
(చింతలూరు)
బ్రాంచి : ట్రంకురోడ్డు - నెల్లూరు

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారిణి డిపో
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చప్పు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధముమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.
'ఆయుర్వేద కేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాతనివారిణి (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

భూ ప్రమాణ వ్యతిరేకుల మహాసభ * * * *

# "భూసంస్కరణల ప్రయత్నాన్ని అరికట్టాలె"

## ఇది వ్యవసాయరంగంలో అసంతృప్తికి, సాంఘికభద్రతలేమికి, ఆర్థికచిక్కులకు దారితీయగలదని శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి ఉద్ఘాటన

### పరిమితి పెట్టకుండా పన్నులేసుకోవలసిందిగా శ్రీ కూకటి కోదండరామరెడ్డిగారి సూచన

ఈనెల 29 తేది సాయంత్రం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్లానింగ్‌బోర్డు సభ్యులు, రైతు ప్రముఖులు శ్రీ కూకటి కోదండరామరెడ్డిగారధ్యక్షతన, నెల్లూరుజిల్లా రైతుమహాసభ దిగ్విజయంగా జరిగింది. జిల్లా నలుమూలల నుండి, ముఖ్యంగా కోవూరు, నెల్లూరు తాలూకాలనుండి చాలామంది, నాయుడుపేట, గూడూరు, ఆత్మకూరు, కావలి తాలూకాలనుండి కొందరు-మొత్తం నూరుమందికి పైగా రైతుప్రముఖులు మహాసభలో పాల్గొన్నారు. భూవసతికి గరిష్టప్రమాణమును వ్యతిరేకించే రైతులే ప్రధానంగా సభలో పాల్గొనడం గమనార్హమైన విషయం. శ్రీ వేమూరు లక్ష్మయ్య, కేసరి వెంకట్రామయ్య, బెజ్జిపూడి వెంకటనారాయణరెడ్డి, ఆ. శేరారెడ్డి, ప్రభృతి కాంగ్రెసు పెద్దలుకూడ సభకువిచ్చేశారు.

#### అధ్యక్షోపన్యాసం

ప్రారంభంలో సభాధ్యక్షులు శ్రీ కూకటి కోదండ రామరెడ్డిగారు, యీ సమావేశము నేర్పాటు చేసిన శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారికి అభినందనాలర్పించారు. ఈ మహాసభ వుద్దేశ్యాన్ని శ్రీ కూకటి కోదండరామ రెడ్డిగారు వివరిస్తూ, రైతులయొక్క భూపరిమాణమునుతగ్గించాలనే ఆందోళన ఎక్కువైందనీ, అందుమీదట నేటి ప్రభుత్వంకూడ భూకమతాలకు గరిష్ట పరిమాణమును విధించాలని ఆసక్తి చూపుతున్నదని చెప్పారు. సోషలిజం అందరికీ వర్తింపజేస్తే ఎట్టి అభ్యంతరములేదనీ, కాగా భూవసతిని రు. 3600/ల వరకే, పరిమితం చేయడం న్యాయంకాదన్నారు. భాగ్యవంతులను, పెట్టుబడిదారులను, పట్టణాలలోని గొప్పయిండ్ల యజమానులను అట్టి పెట్టి, మనపైననే ప్రభుత్వం విరుచుకు పడడం సమంజసంగా లేదన్నారు. అవసరమైతే తమపైన కూడ పన్నులను విధించుకోమన్నారు. ఇకమీదట యింతకంటే మించి కొనకుండా వుండేట్లు పరిమితిని నిర్ణయిస్తే తమ కభ్యంతరం లేదన్నారు. ఈవిషయాలన్నిటినీ సావధానముగా చర్చించి నిర్ణయించమని సభ్యులను కోరారు.

#### ప్రారంభోపన్యాసము

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు మహాసభను ప్రారంభిస్తూ భూసంస్కరణలు, అందువల్ల ఏర్పడే చిక్కులను గురించి తెలియజేశారు. ప్రపంచంలోను, మనదేశంలోను మహత్తరమైన మార్పులు జరుగుతున్నాయనీ, సామాన్యులకు అన్ని సౌకర్యాలు కలుగజేయాలనీ, ఆర్థికసమానత్వం తీసుకరావాలనీ, పేదవారిని మంచిస్థితిలోకి తీసుకొనిరావాలనీ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదనీ, అందులకై భూవసతికి గరిష్ట పరిమాణం ఏర్పాటుచేయాలని ప్రయత్నం జరుగుతున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడ భూసంస్కరణలు ప్రవేశపెట్టుటకు ప్రయత్నిస్తున్నదనీ, యీ సమయంలో మన ఆస్తులను సంరక్షించుకొనే ప్రయత్నం చేసుకోకపోతే చిక్కులలో పడతామనీ, ఈ ప్రయత్నాన్ని అరికట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, మనంకూడ



అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ఈ విషయం కొంతవరకైనా సంఘటితయింపుగావుండే సమావేశం కావడం సంతోషకరమన్నారు. ఈ విషయంలో యితర జిల్లాలవారు స్తబ్దుగా వున్నారని మీరనవచ్చు కాని మనం ప్రారంభిస్తే వారుకూడ ముందుకొస్తారనీ, మనవుద్దేశ్యాలు తెలియజేసి వారికి మనందారిచూపిన వారమౌతామన్నారు.

రెండవ పంచవర్ష ప్రణాళికలో భూవసతికి గరిష్టప్రమాణం ఏర్పరచాలని నిర్ణయించారని, రు. 3600/- ఆదాయానికిపైబడ్డ భూములను పూర్తిగా యితరులకు పంచిపెట్టాలన్నారనిచెప్పి, దీనికి పూర్వచరిత్రను శ్రీ రామచంద్రారెడ్డిగారు వివరించారు. 1951 లో అప్పటి మద్రాసు ప్రభుత్వం భూసంస్కరణల విషయమై సుబ్రహ్మణ్యం కమిటీచేత విచారణజరిపించి, యికమీదట క్రొత్తగా సంపాదించే భూములకుమాత్రమే గరిష్టపరిమితి విధించాలని, ప్రస్తుత భూకమతాలను తాకకూడదని చెప్పారన్నారు. నష్టపరిహారం రు. 75 కోట్లు యివ్వాల్సివుంటుంది కాబట్టి, భూసంస్కరణల ప్రయత్నాన్నే ప్రభుత్వం మానివేసిందన్నారు. ఆంధ్రప్రభుత్వంకూడ లక్కరాజు సుబ్బారావు కమిటీచే విచారణ చేయించిందనీ, వారుకూడ ప్రస్తుత భూకమతాలను తాకకూడదని, యికముందు సంపాదించే భూములపైనే పరిమితిపెట్టాలని చెప్పారన్నారు. ఇప్పటికే భూకమతాలు ఛిన్నమైపోయినవనీ, ఆటువంటప్పుడు భూసంస్కరణలు అవసరంలేదనే విషయాన్ని ప్రభుత్వానికి నివేదించాలన్నారు.

ప్లానింగ్ కమిషన్‌వారు భూకమతాల గరిష్టపరిమాణంనుండి, కొన్నిరకాల భూములను — తేయాకు, కాఫీ, పండ్లతోటలు, పాలసరఫరా క్షేత్రాలను; చక్కెర ఫ్యాక్టరీల అనుబంధ వ్యవసాయ క్షేత్రాలను మినహాయించాలన్నారనీ, దీనివల్ల మన జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీలు లేవు కాబట్టి మన భూములను తెగనమ్ముకోవలసి వుంటుందనీ, కృష్ణాజిల్లాలో అయితే వుల్లపల్లిలో జరిగినట్లుగా, గరిష్ట ప్రమాణంనుండి తప్పించుకో వచ్చుననీ, యిలా కొందరిమీద దయ, మరి కొందరిపై ప్రతికూలత ప్రదర్శించడం కోతనీయమన్నారు. అందువల్లమనం జాగ్రత్తపడాలని శ్రీ రామచంద్రారెడ్డిగారు రైతులకు హెచ్చరిక గావించారు.

భూసంస్కరణలలోని అసమంజసతను వివ

—కొరవ 9వ పేజీలో

## రాపూరుతాలూకా గ్రామోద్యోగులకు శ్రీముఖాలు-జమాబంది గైర్‌హాజరుకు

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగులు సమ్మె విరమించవచ్చునని దిన పత్రికలలో ప్రకటితమైన ఒక హైదరాబాదువార్త తెల్పుతున్నది. గ్రామాధికార్లు సమ్మె విరమించినప్పుడు, ప్రభుత్వం వారికోర్కెలను సానుభూతితో పరిశీలిస్తుందట.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన విజయవాడలో జరిగిన రాష్ట్రసంఘ కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వంవద్దకు తుదిసారిగా రాయబారం పోవునట్లు, అంతవరకు రాజీనామాలను ప్రభుత్వానికి కందజేయకుండా ఆపుటకు నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది.

నెల్లూరుజిల్లాలో జమాబందికి హాజరుకాని గ్రామాధికార్లపై చర్యతీసుకునే విచక్షణాధికారం ఆయా డిప్యూటీ కలెక్టర్లకివ్వబడినదట. రాపూరుతాలూకాలో జమాబందికి హాజరుగానివారికి ఎందుకు చర్యతీసుకోగూడదో సంజాయిషీ చెప్పుకోవలసిందిగా శ్రీముఖాలిచ్చినట్లు తెలుస్తున్నది.

### నెల్లూరుజిల్లా కార్యవర్గం

నెల్లూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గ సమావేశం గత 21 తేది సూళ్లూరుపేటలో శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారి అధ్యక్షతన జరిగింది.

కృష్ణజిల్లా బెజవాడ తాలూకాలో గ్రామాధికార్లను బర్తరఫ్ గావించిన ప్రభుత్వ చర్యను నిరసిస్తూ; గ్రామాధికార్ల కనీసపు కోర్కెలు తీర్చకుండా ప్రభుత్వం నిర్లక్ష్యము చేయుచున్నదిగాన, జిల్లాలోని గ్రామాధికార్ల వద్ద, గ్రామనౌకర్లవద్ద రాజీనామాలు సేకరించి, కార్యదర్శి గాదిరాజు సింహాద్రిరావు గారివద్దకు చేర్చవలసినట్లు తీర్మానించబడింది.

—మా. వి.

### పై తీర్మానాలకు సూళ్లూరుపేట మహాసభ సమర్థన

సూళ్లూరుపేట తాలూకా గ్రామోద్యోగుల మహాసభ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారి అధ్యక్షతన 21 తేది సూళ్లూరుపేట చిత్రకూటంలో జరిగింది. రాష్ట్ర, జిల్లా సంఘముల కార్యదర్శులు శ్రీయుతులు బుద్ధవరపు వెంకటరత్నం, సింహాద్రిరావుగారలు సంఘ పటిష్టత, గ్రామోద్యోగుల విధులనుగూర్చి ముచ్చటించిరి. చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, రాష్ట్ర సంఘ ఆదేశానుసారం అందరూ సమైక్యంగా నడిస్తే, గ్రామోద్యోగుల కోర్కెలు అనతికాలంలో నెరవేరగలవన్నారు.

తాలూకా సంఘానికి శ్రీ పి. సుందరరామానాయుడుగారు అధ్యక్షులుగా, సి. నారాయణరెడ్డిగారు ఉపాధ్యక్షులుగా, ఏ. వి. శేషగిరిరావుగారు కార్యదర్శిగా, వి. ప్రకాశరావుగారు సహాయకార్యదర్శిగా-నూతన కార్యవర్గం ఏర్పడింది.

తాలూకాలోని గ్రామాధికార్ల రాజీనామాలను సేకరించి, జిల్లా సంఘంద్వారా సమర్పించుటకు ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

—పి. వి.

### కందుకూరు పరిస్థితి

గత 12 తేది జరిగిన సమావేశంలో తీర్మా

—కొరవ 9వ పేజీలో

The Canara Banking Corporation Ltd.,
దీ కనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారు
(స్థాపితము 1906)
(మెయిన్ బ్యాంకు - హెడ్ఆఫీసు - ఉడిపి)
ప్రకటన
తమ 45-వ బ్రాంచిఆఫీసును నెల్లూరునందు (10/31, కొత్తపేట...) జూలై 31 తేది బుధవారం ప్రారంభించినారని తెలుపుటకు సంతోషించుచున్నాము. వసూలైన మొత్తము 7 కోట్ల రూపాయలకు మించియున్నది.
అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యవహారములకు జరుపుదుము.

జమీన్‌రైతు

హేవిళంబి శ్రావణ శుద్ధ సప్తమి
11 శ్రావణం 1879 (2—8—1957)

## సమ్మెలు

దేశంలో తిరుగా సమ్మెల వాతావరణం దట్టంగా అలముకొంటున్నది.

రాష్ట్రంలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు దుస్థితి వారాన్ని ప్రశాంతంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకమూ జరగలేదు కాబట్టి, అది ప్రజల దృష్టిని కూడా అంతగా ఆకర్షించలేదు.

గ్రామోద్యోగులు మాత్రం సమ్మె కొనసాగించారు. జమాబందులకు హాజరుకాలేదు, శిస్తులు వసూలు చేయలేదు, రాజీనామాలకు సిద్ధపడ్డారు. ప్రభుత్వం, తన ధర్మాన్ననుసరించి, సమ్మెను వ్యతిరేకిస్తూ కఠినంగా ప్రకటనలు చేసినా, వారిపట్ల సానుభూతి లేదని చెప్పలేము. గ్రామోద్యోగుల వేతనాలు, గ్రామపాలన మున్నగు సమస్యలను పరిశీలించుటకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. అందులో ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధికి ప్రాతినిధ్యం యిచ్చి ప్రభుత్వం విశాలదృష్టిని ప్రదర్శించలేకపోయింది. గ్రామోద్యోగులలో కూడా సహాయ నిరాకరణపట్ల పట్టుదల సడలినట్లు కనుపిస్తుంది. రాజీనామాలను, తొందరపడి ప్రభుత్వానికి అందజేయవద్దని విజయవాడలో జరిగిన గ్రామోద్యోగుల సమావేశం సలహా యివ్వడంద్వారా ఎంతో విజ్ఞతను ప్రదర్శించారని చెప్పవచ్చు. ప్రభుత్వమూ రాష్ట్రసంఘ ప్రతినిధులను దగ్గర చేర్చుకొని సామరస్య పూర్వకంగా సాధ్యమైనంత తొందరలో యీ సమస్యను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాము.

ఇక యావత్ దేశానికి సంబంధించి తంతి—తపాలా వుద్యోగులు, సాగరస్యానికంటే, సమ్మెకే ప్రాధాన్యమిచ్చి, ప్రయత్నంలో వున్నారు. రాష్ట్రోద్యోగుల వేతనాలతో పోల్చి చూస్తే, కేంద్రోద్యోగుల జీతాలు ఎంతో మెరుగు. దాదాపు రెట్టింపుగా వుంటాయి. ఉద్యోగపరిస్థితులు గూడా ఆకర్షణీయంగానే వున్నాయి. అలాంటప్పుడు కొంత మంచి స్థితిలో వున్న కేంద్రోద్యోగులు సమ్మెలలాంటి తొందరపాటు చర్యలకు పూనుకోవడం సమర్థించలేము. అందులోనూ తంతి—తపాలావారి కోర్కెలపట్ల ప్రధానమంత్రిగూడా ఎంతో సానుభూతి చూపారు. స్వయంగా వారి నాయకులను పిలిపించి సంప్రదించారుగూడా. కదపవారి కోర్కెలు చాలవరకు అంగీకరించబడ్డాయి. వేతనాల నిర్ణయసంఘ నియామకానికిగూడా ప్రభుత్వం తన ఆమోదాన్ని తెల్పింది. ఈ పరిస్థితుల్లోగూడా తంతి—తపాలా వుద్యోగుల సంఘం సమ్మెకే పట్టుదల చూపుతున్నదంటే ఆ బాధ్యత వారిదే అవుతుంది. దేశస్థితిని గమనించకుండా, ప్రజాళికా ప్రగతికి ఆటంకం కల్గించడం ఆమోదింపరాని విషయం. అందులో ప్రధానమైన ప్రభుత్వాంగానికి చెందిన తపాలాశాఖ దీనికి పూనుకోవడం సమర్థనీయంగాదు. తమకంటే అధోగతిలో ఎక్కువమంది వున్నారని గ్రహించి, ప్రభుత్వాను మనదనిగుర్తించి, దేశ సౌభాగ్య సాధనలో తమవంతు త్యాగమూ వున్నదని తెల్సుకొని, సమ్మె ప్రయత్నాన్ని విరమించి, ప్రభుత్వాభిమానాన్ని, సహాయాన్ని పొందవలసిందిగా తంతి—తపాలా వుద్యోగులకు విజ్ఞప్తిచేస్తున్నాము. అట్లుగాక వారు సమ్మె చేయుటకే నిర్ణయిస్తే, దానిని ప్రతిఘటించుటలో ప్రభుత్వానికి ప్రజలు అన్నివిధాల సహకరించక తప్పదు.

———

# చలనచిత్ర వజ్రోత్సవం

(12వ పేజీ కొరవ)

రామబ్రహ్మం. నాగేశ్వరరావులోని నటనాంశని సెల్యులాయిడ్‌లో ఎంతవరకూ మలచడానికి వీలవుతుందో అంతవరకూ మలచడానికి తీవ్రకృషిచేశాడు రామబ్రహ్మం. ఆ తర్వాత "ముగ్గురు మరాఠీలు" నిర్మించబడడం, అందులోని నాయకుని పాత్రని నాగేశ్వరరావే నిర్వహించడం, అందరూ హర్షించడం. ఆతన్ని జానపద చిత్రాల నాయకుణ్ణిచేసి వేశాయి. జానపద చిత్రయుగాన్ని యథేచ్ఛగా పాలించిన నాయకుడు నాగేశ్వరరావు.

## నాగేశ్వరరావుకి రత్నమాల

భరణీవారు రత్నమాలతీస్తూ భానుమతికి పరిపక్వ్జెఆయిన నటుడు కోసం చూస్తున్నారు. హీరోలకి కొంరతగావున్న ఆసాడు ఈ క్రొత్త హీరోకి అవకాశాన్నిచ్చి ప్రోత్సహించాడు రామకృష్ణ. నాగేశ్వరరావు ఆ పాత్రలో క్రొత్తరుచుల్ని చూపించి ఆంధ్రప్రేక్షకుల్ని ఆకట్టుకోగలిగాడు.

## కీలుగుర్రంతో తమిళదేశం

శోభనాచలాధీశ్వరుని చిత్రం కీలుగుర్రం నాగేశ్వరరావు అంజలి జంటని అందించింది. ఆ రెండుపేర్లతో ఆంధ్రదేశం మ్రోగిపోయింది. చిత్రం బాగా డబ్బింగ్ అయిందికూడా నాగేశ్వరరావు ప్రప్రథమంగా తమిళచిత్రరంగానికి కీలుగుర్రంతోనే పరిచయంఅయి పేరుతెచ్చుకున్నాడు. నాగేశ్వరరావుని తమిళ చిత్రరంగానికి పరిచయంచేసిన ఖ్యాతి నిజానికి శోభనాచలాధీశ్వడిదన్నమాట.

## పల్లెటూరి పిల్లతో — పరిణతి

బి. ఏ. సుబ్బారావు దర్శకత్వంక్రింద విడుదల అయిన "పల్లెటూరిపిల్ల" చిత్రం — నాగేశ్వరరావు జీవితంలో చెప్పుకోతగ్గ పెద్దమార్పుని తీసుకొని వచ్చిందంటే అతిశయోక్తి ఏమీ కాదు. ఆ చిత్రంలోనే నాగేశ్వరరావులోని నటనాంశ ప్రదర్శితమైంది. స్టంటుమాస్టరు హీరో కాదనీ, అతనిలోనూ ఒక వ్యక్తిత్వంవుందనీ, అతని కళాకృషి ప్రవర్ధమానం అవుతూందనీ చెప్పిన చిత్రం పల్లెటూరి పిల్ల. ఒక్కమాటలో చెప్పాలంటే నాగేశ్వరరావు నటన పల్లెటూరిపిల్లతో పరిణతి చెందిందన్నమాట.

## నాగేశ్వర్రావు సంసారం

జానపద నాయకుడుగా గుర్తించబడ్డ నాగేశ్వరరావు జానపద యుగాంతంతోపాటే అంతం అయిపోలేదు. నటుడిగా అతని శక్తి సామర్థ్యాలు సాంఘికాలమీద మంచి శిల్పాన్ని చూపించాయి. సంసారం చిత్రం నాగేశ్వరరావు నటించిన ప్రథమ సాంఘికమే అయినా అది అతని చిత్రజీవితాన్ని వెలుగుబాటలో నడిపించిందనాలి. జానపద యుగసంధ్యలో అస్తమించకుండా సాంఘిక యుగోదయంనుంచి ఈ నాటి పౌరాణికాలదాకా చిరంజీవి అవగలిగిన ఈ కళాకారుడికి నా అభినందనల్ని అర్పిస్తున్నాను. నాగేశ్వరరావు చిత్రాలంటే విరగబడే ప్రేక్షకులు ఎందరో వున్నారు. అంత 'పాపులర్' రాజకీయ వ్యక్తులకికూడా లేదంటే ఆశ్చర్యపడనవసరం లేదు.

## దేవదాసు-విప్రనారాయణుడు-రామకృష్ణుడు

ఈ మూడూ మూడు ఉత్తమశ్రేణికి చెందిన ప్రముఖపాత్రలు. ఆంధ్రదేశానికి ఈ పాత్రలంటే మక్కువ ఎక్కువ. ఈ మూటినీ ప్రదర్శించగలిగే అవకాశం రావడం ఒక మహత్తరం అనే చెప్పాలి. విభిన్నమయిన ఈ పాత్రల్ని నటించి ఆంధ్రప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నాడు నాగేశ్వరరావు. ఆంధ్ర ప్రేక్షకుల మంగళ హారతులెత్తిన పాత్రలీమూడు. కొందటినుంచీకూడా నాగేశ్వరరావుకి ఇలాంటి ప్రముఖ పాత్రల్ని వేసే అవకాశాలే వచ్చాయి. ఆ అవకాశాలే అతని భవిష్యత్తుకి చిత్రసీమలో చెక్కుచెదరని ఉక్కుపోత పోసినవి. ఏంటులూ ఇప్పటన్ని చాలా చిక్కని పాత్రల్ని అందించి, ఉత్తమ స్థాయిలో వాటిని నిలిపిన ఖ్యాతి నాగేశ్వరరావుకి వుంది.

## నాగేశ్వరరావులో అన్నపూర్ణ

అన్నపూర్ణా సంస్థని స్థాపించి ఆదర్శవంతంగా దాన్ని నడుపుతూ, ఉత్తమ సాంఘికాల్ని అందిస్తున్న నాగేశ్వరరావు అన్నపూర్ణలాంటివాడు. అతని హృదయమే అన్నపూర్ణ అయివుండాలి. అతనిలోని కళాంశ - విభిన్నమయిన వివిధ పాత్రలకి ఎల్లా రూపు దిద్ది తానే అయిపోయిందో, అల్లాగే అతని హృదయం అన్నపూర్ణ అయి చేమిని కలిమి చేస్తూ వచ్చింది. అతనిలోని ఆ అన్నపూర్ణ శాశ్వతం అయి కలిమికి ఎప్పుడూ బంగారు కలశాన్ని ఎత్తాలని ఆశిద్దాం.

## చిరంజీవ శతాయుష్మాన్‌భవ

అనేకమయిన చిత్రాలలో ప్రధానభూమికల్ని విజయవంతంగా నిర్వహించి అటు ప్రేక్షకుల మన్ననల్ని, ఇటు నిర్మాతల శుభాకాంక్షల్ని అందుకుంటూన్న నాగేశ్వరరావుని - ఈ వజ్రోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. నూరు సంవత్సరాలూ బ్రతికి, బ్రతికినంతకాలమూ కళాతపస్సుచేస్తూ సిద్ధి పొందాలని జమీన్‌రైతు ఆశీర్వదిస్తూంది.

## వజ్రోత్సవ సభామండపంమీద విశేషం

విజయా గార్డెన్సులో ప్రత్యేకంగా నిర్మించబడ్డ విశాలమయిన అందమైన సభామండపం, ఆహ్వానితులకు చెయ్యబడిన సౌకర్యాలు బ్రహ్మాండంగా వున్నాయని చెప్పని వాళ్ళు కనబడ్డేదు. చలనచిత్ర కళాకారుడు జరుపుకున్న వజ్రోత్సవంలో-ప్రధాన న్యాయమూర్తి పి. వి. రాజమన్నార్, ఆంధ్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు సత్యనారాయణరాజు, ఆంధ్ర విశ్వవిద్యాలయ వుపాధ్యక్షుడు శ్రీకృష్ణ, మద్రాసు ముఖ్యమంత్రి కామరాజునాడార్ లాంటి రాజకీయ వ్యక్తులు, విద్యావేత్తలంతా పాల్గొనడం ఒక విశేషంకాదా? ప్రైస్ ప్రెసిడెంటు డాక్టరు రాధాకృష్ణన్, ఎన్. జి. రంగా, విద్యామంత్రి పట్టాభిరామారావు, యమ్. పి. గవర్నరులాంటి వ్యవహారజ్ఞులు శుభాశీస్సుల్ని అందజేయగా నాగేశ్వరరావు వజ్రోత్సవమే అయినా చలనచిత్ర చరిత్రలో ఇది క్రొత్త అధ్యాయమే! స్వర్ణయుగమే!

## సోదరభావం కొనియాడతగింది

వజ్రోత్సవ సందర్భంలో తెలుగు, తమిళ భాషాలు లేకుండా ఎక్కువ తక్కువ అభిప్రాయాల్ని ధరిలేనిస్వకుండా ప్రధాన నటులంతా ఈ వజ్రోత్సవ కార్యకలాపంలో పాల్గొనడం, పరస్పర ఆతిథులకు పోరసుల్లా సహకరించడం కొనియాడదగింది. నాగయ్య, యస్. వి. రామారావు, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, జగ్గయ్య, తంగవేలు మొదలైనవార్లు సభామంటపంమీద కార్యకలాపాల్ని చక్కదిద్ది ఎంతో సదభిప్రాయాన్ని కలిగించారు.

## భానుమతిరాలేదు

వజ్రోత్సవంలో చిత్రసీమకి సంబంధించిన చాలామంది పెద్దలూ, చిన్నలూ, వృద్ధులూ, ఆనందంతో పాల్గొన్నారు. భానుమతి రానిలోటు బాగా కనిపించిపోయింది.

నాగేశ్వరరావు నాయకుడిగా - భరణిలో నటించిన ప్రతి చిత్రమూ విజయవంతం అయింది. అతనిప్రక్క నాయకిగా నటించిన భానుమతి ఆ విశేష సందర్భంలో కనిపించకపోవడం... ఊ... !!!!

## ఆంధ్ర విశ్వవిద్యాలయానికి 25 వేలు

"కొందరు విద్యార్థులకు సహాయం చెయ్యాలన్న నా ఆశయాన్ని పురస్కరించుకొని విద్యార్థి వేతనాల్ని ఏర్పాటుచెయ్య వలసిందిగా అర్థిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయానికి నేను ఈ 25 వేల రూపాయలను అర్పిస్తున్నాను. మద్రాసు విశ్వవిద్యాలయానికి కూడా కొంత యివ్వాలని అనుకొంటున్నాను." అన్నారు నాగేశ్వరరావు వజ్రోత్సవ సభలో.

నాగేశ్వరరావు ఇచ్చింది 25 వేలే అయినా - ఎన్నదగిన ఘనకార్యం చేశాడు. ప్రపంచంలో ఏనటుడూ చెయ్యని ఈ పనికి అభినందించాలి అతన్ని.

25 వేల రూపాయల చెక్కు ఉన్న దంతపు పేటికను కామరాజ్ నాడార్ చేతులమీంచి అందుకున్న ఆంధ్రాయూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ కృష్ణ ప్రసంగిస్తూ - నాగేశ్వరరావు ఈ విశాల మనస్తత్వంతో విశ్వవిద్యాలయంలో యోగ్యమైన సభ్యులయ్యారని ప్రకటించారు. యూనివర్సిటీలో లలిత కళాభివృద్ధికి నాగేశ్వరరావు సహాయ సహకారాలు కావాలని ఆయన అభ్యర్థించారు. అంతే కాదు - సెనేట్ మీటింగు అన్నింటికీ నాగేశ్వరరావు హాజరుకావాలనికూడా అన్నారు. లలితకళా పరంగా ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మరింతదగ్గరకు తెచ్చిన నటుడు నాగేశ్వరరావునీ, అతని సంకల్పాన్ని కొనియాడకుండా ఉండలేదు ఎవ్వరూ.

## నాగేశ్వరరావు కృతజ్ఞతాంజలి

వజ్రోత్సవ సభలో ప్రసంగిస్తూ - నాగేశ్వరరావు తన భవిష్యత్తుని తీర్చిదిద్దిన నిర్మాతలకీ, దర్శకులకీ, సాంకేతిక నిపుణులకీ, తనతో నటించిన నటీనటులకీ, పత్రికలవారికీ, ప్రేక్షకులకీ కృతజ్ఞతాంజలిని అర్పించాడు. తన ఆహ్వానాన్ని మన్నించి, దయచేసి, ఈ మహోత్సవాన్ని మధురంగా జరిపించిన సభాసదులందరికీ కృతజ్ఞతాభివందనాల్ని చెప్పాడు.

## "చిత్రవహాలి" మీద వినోదపు పన్ను తొలగించాలి.

అనేకమయిన చిత్రాలలోని నన్ని శాఖల మూల్యంగా పనిచేసి అనుకున్న చిత్రం అయినా ఈ "చిత్రమాలి"- ఆంధ్రదేశంలో పోతూనే పోతుందని చిత్రమాల ప్రదర్శనకి మానేసే వాళ్ళు అంటున్నారు. ఈ 'చిత్రమాలి' చిత్రాన్ని 'సరదాగా తీర్చిదిద్దుటర్స్' ఆంధ్రలో విడుదల చెయ్యబోతున్నారు. దీని

—కొరవ 9 వ పేజీలో

# ఇదీ లోకవృత్తం!

*** లోక సంచారి ***

## వార్సా తాత్విక మహాసభ

**త్రావ్సు** - పదమరశేకమై వార్సానగరములో తాత్విక సమస్యల చర్చ జరిగిందని విన్నాము. మూడు రోజులు ముచ్చటగానే ముచ్చట్లన్నీ నడిచినవి. నాల్గవరోజున కథ అడ్డం తిరిగింది. మా తత్వం ఎక్కువంటే, మా తత్వం ఎక్కువని ఉభయులు పరస్పరం కొట్లాడుకొని సభ ముగించారు.

అనాదైనతత్వం ఒకటేఅయినా, చిరకాలం నుంచీ లోకంలో తాత్వికుల కలహాలు వుండనే వున్నవి. మనవద్ద కేశవా అంటే చెవులు మూసుకున్నవారు, శివశివా అంటే చెవులు మూసుకున్నవారు చాలకాలం వెలసిరిగదా! తదుపరి, యాత్రికులకు విష్ణ్వాలయం ప్రక్కన శివాలయం వెలసేటట్లు, దేశాన మందిరాలు నిర్మాణమైనవి. ఆకలహం, ఈరాజీ మధ్యలో ఎన్నాళ్లు గడిచిపోయినవో?

అటువంటప్పుడు, మానవుల వ్యక్తిగత ఆధ్యాత్మిక వికాసంకోసం యేర్పడిన ఆ తత్వాల మధ్యనే ఇంత ఆరాటం వుండినపుడు మానవుల భౌతిక, ఆధ్యాత్మిక, సామాజిక జీవనాలకు సంబంధించిన రెండు విభిన్నతత్వాల మధ్య సమాధానం కుదరడం సంభవమా?

ఎన్నటికైనా ఈ లోకంలోనుంచి ఈ తత్వాలన్నీ పోతేగాని, అసలైన తత్వం లోకులకు అందదు. తత్వం ఏకమైనపుడు, ఈతత్వాలన్నీ ఎందుకూ అంటే, మానవాళి అంతా కలిసి సమానస్థాయిలో తత్వాన్ని చర్చించుకునే స్థితిలో లేదుగనక ఇట్లా జరుగుతున్నది. అందువల్లనే చిత్రవిచిత్రంగా తత్వాలుంటున్నవి.

ఇటీవల పరమపదించిన ఆగాఖాన్ జీవనం, అంత్యక్రియలు, తదనంతరం గురుపీఠానికెక్కించబడిన యువకుని పరిస్థితిఅంతా గమనిస్తావుంటే ఏమనిపిస్తుంది? ఇస్మాయిలీలకు ఆ గురుపీఠముందుగల భక్తిశ్రద్ధలను పరికిస్తే ఏమనిపిస్తుంది?

ఎక్కడికక్కడికి మానవ సమూహాలు ఒక తత్వాన్నీ, గురుపీఠాన్నీ స్థాపించుకుంటారు. మానవం మనిషిని ఏదో ఒకవాదం తత్వం వైపుకు లాగుకుని పోతుంది. ఆ పోవడంలో ఎవరి పోకడలు వారివి. ఆ యా మానసముల ధోరణినిబట్టి, అరవిందులు, జిడ్డు కృష్ణమూర్తి, శ్రీరమణులు, రామదాసస్వామి ఇంకా ఎందరో తాత్వికులు అనేకమందిని ఆకర్షించారు. ఇది అంతులేనిగాథ. భవిష్యత్తులో ఈ ప్రపంచాన్ని మనం ఊహాచే

—కొరవ 8 వ పేజీలో

## ఆంధ్ర వార్తలు

● క్రొత్తగవర్నరు శ్రీ భీమసేన్ సచార్ 1 తేది అధికారం స్వీకరించారు. ఆంధ్రులకు నాగార్జున సాగరాన్ని ప్రసాదించిన శ్రీ త్రివేదికి తెలుగువారు విచారంతో వీడ్కోలిస్తున్నారు.


● బాపట్లలోవున్న పశువైద్య కళాశాల తిరుపతికి మార్చుటకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కావలసిన భవనాది సౌకర్యాలను ఏడుకొండలవాడు సమకూర్చుతానన్నాడట.

● కర్నూలులో నెల 21 తేది వైద్యకళాశాల కేంద్రీ ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి గారిచే ప్రారంభించబడింది. కోటిన్నర ఖర్చుతో ప్రభుత్వ కార్యాలయాలకు నిర్మాణమైన భవనాలు, 450 ఎకరాల ప్రదేశం యీ కళాశాలక్రింద వుండగలదట. ఆంధ్రలో యిది మూడవ వైద్య కళాశాల. తిరుపతిలోగూడా మరొకటి నెలకొల్పగలమన్నారు శ్రీ సంజీవరెడ్డి. బ్రహ్మ దలచుకొంటే ఆయుష్షుకు కొంచేమిటి!

—కొరవ 8 వ పేజీలో

## ప్రధాని నెహ్రూ

ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ దినచర్యలు సెల్యులాయిడ్ లో చిత్రించబడినవి. వేకువనే ప్రారంభమయ్యే జవహర్ నిర్విరామ దిన కార్యక్రమం చాలప్రొద్దుపోయిన తర్వాత సమాప్తమవుతుంది. ఈ కార్యక్రమంలోని ఒకటిరెండుఘట్టాలు




1 పిల్లికి ఆహారం పెడ్తున్న నెహ్రూ
2 గుఱ్ఱానికి దాణా వేస్తున్న ప్రధాని
3 వ్యాహ్యాళిపోయినపుడు చిన్న పిల్లలతో కబుర్లు చెప్పుకుంటున్న జవహర్.
4 పఠనమందిరంలో నిమగ్నులైయున్న ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ.

# 'ప్రజాద్రోహి' పదసృష్టికర్త స్టాలిన్! ★★

## ఘాతుకచర్యలు కప్పిపుచ్చుకోడానికి యీ 'తెర' చక్కగా ఉపయోగపడ్డది

### స్టాలిన్ నిజ స్వరూపం

శ్రీ గండికోట వెంకటేశ్వర్లు

తనకు గిట్టనివాళ్ళను హతమార్చుటద్వారా తన నిరంకుశ అధికారమును స్థిరపరుచుకొనుటకు స్టాలిన్ ఉపయోగించిన భాషలో 'ప్రజాద్రోహి' అన్న జంటపదాలు, నేటి అణ్వాస్త్రములకంటె సోవియట్ కమ్యూనిస్టులను అనుక్షణమూ గజగజ లాడించినవి. ప్రతి సందర్భంలోను స్టాలిన్ చేతిలోని అధికార శక్తుల విలయ నృత్యమునకు యీ పదములు నాందీ వాచకంగా ప్రయోగింపబడేవి. తన ఘాతుక చర్యలను కప్పిపుచ్చుకొనుటకు స్టాలిన్ యీ 'ప్రజాద్రోహి' అను తెరను బహుచక్కగా ఉపయోగించుకున్నాడు. కృశ్చేవ్ చెప్పినవిధంగా అసలు 'ప్రజాద్రోహి' అను పదమును సృష్టించింది స్టాలిన్. తనతో యేకీభవించ నటువంటి నిష్కళంక విప్లవయోధులను కుదమట్టించుటకుగా స్టాలిన్ ప్రత్యేకంగా యీ సూత్రమును కనిపెట్టాడని కృశ్చేవ్ ఆరోపించుటలో ఆశ్చర్యంలేదు. (నేడు యీ పదజాలం విరివిగా కమ్యూనిస్టుల పరిభాషలో కానవస్తుంది. చివరకు కర్నూలును ఆంధ్ర రాజధానిగా నిర్ణయించు సందర్భంలో అందుకు అనుకూలంగా ఓటుచేసిన శాసన సభ్యులను 'ప్రజాద్రోహులు' అను శీర్షిక క్రింద వారి పేర్ల జాబితాను 'విశాలాంధ్ర'లో ప్రకటించిన వైనం ఆంధ్రప్రజానీకానికి జ్ఞప్తి ఉన్నదని విశ్వసిస్తున్నాను.)

ఇక స్టాలిన్ యేవిధంగా యీ జంట పదములను ప్రయోగించిందీ, వాటిని ఆధారంగా తీసుకుని అమలుపరచిన విధానమునుగూర్చి కృశ్చేవ్ చెప్పిన మాటలివి: ఈ జంట పదముల ప్రయోగం ప్రారంభింప బడడంతో, వివాదంలోకి, దిగిన ఫలానా సభ్యుడు లేక సభ్యులు సిద్ధాంత సంబంధమైన పొరబాట్లు చేస్తున్నారని ఋజువు చేయవలసిన అగత్యం లేకపోయింది; అట్టి నిరూపణకు బదులుగా, తనతో ఏకీభవించని వారిపట్ల, లేదా తనపట్ల భేదాభిప్రాయం కలిగియున్నారని అనుమానం కలిగినవారిపట్ల, విప్లవ న్యాయరీతులకు, ప్రమాణాలకు విరుద్ధంగా ఘోర హింసాత్మక పద్ధతులు అవలంభించుటకు స్టాలిన్ వెసులుబాటు కలిగింది. 'ఈ ప్రజావిరోధి' అనుభావం వ్యక్తిలో సిద్ధాంత సంబంధమైన అంతరంగిక 'పోరాటాలకు' గల అవకాశం కుదించిపెట్టినట్లయింది; కనీసం ఆచరణకు సంబంధించిన సమస్యల్లో కూడా తమ తమ భావాలు తెలియచేయుటకు వీలు లేక పోయింది. అనగా సభ్యుల్లోని స్వతంత్ర భావనాశక్తి పూర్తిగా నిర్మూలించబడిందన్నమాట. పోగా ఈ ప్రజాద్రోహుల, నేరాలు ఋజువు చేయుటకు కనిపెట్టబడిన మార్గం ఘోరాతిఘోరమైనది. అది నేటి న్యాయశాస్త్ర ప్రమాణాలకు సంపూర్ణంగా విరుద్ధమైనదికూడా. దోషులని (అనగా కమ్యూనిస్టులపరిభాషలో 'ప్రజాద్రోహులు')

—కొరవ 10 పేజీలో

అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్‌పౌడర్ & స్నో



గగన కుసుమము వంటి ఈ అపూర్వ సౌందర్య పకరణములు విజయా కెమికెల్స్‌వారి సుదీర్ఘ పరిశోధనా ఫలితముగా తమకు లభించుచున్నవి. నవీనమైన కెమికెల్స్‌వల్ల పరిమళద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. వీటి ఉపయోగం వల్ల మీ సౌందర్యమును ముఖవర్చస్సును ఇనుమడింపచేయును. ఉపయోగించిన అతిశీఘ్రకాలంలోనే వీటి గుణములు మీరు గమనించగలరు.

నేడే ఉపయోగింపుడు

విజయా కెమికెల్స్-మద్రాసు

స్టాకిస్టులు:- రామా ఏజన్సీస్ — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 నం.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును

# నెల్లూరు వచ్చేట్లు

విమర్శకుడు

## నెల్లూరు ఎరువుల కుంభకోణం

[illegible]

## ఇంజనీయర్ల ఆక్రమము

[illegible]

## శ్రీ కస్తూరిదేవి విద్యాలయము

మనిమూలవారి పెండ్లికట్నం
రూ. 100/- లు

[illegible]

తిక్కవరపు రామిరెడ్డి,
విద్యాలయ కమిటీ అధ్యక్షులు.

## దొంగలు - తోడుదొంగలు
### 33 మంది అరెస్టు

[illegible]

పట్టపగలు దొంగతనం

[illegible]

## జమీన్ రైతుకు విరాళ దానం

రాపూరు తా॥ గుండవోలు మునసబు శ్రీ నల్లిరెడ్డి ఆదినారాయణరెడ్డి గారు జమీన్ రైతుకు రూ. 100/- లు కష్టకాలంలో ఒక విరాళముగా ధర్మం ఇచ్చుటకు వాగ్దానం చేసినందుకు వారికి మా కృతజ్ఞతా పూర్వకవందనాలు.

నెల్లూరు వెంకట్రామానాయుడు,
పత్రికాధిపతి.

[illegible]

## 6 దొంగతనాలు

[illegible]

## తోటపల్లిగూడూరు బ్లాకు

[illegible]

## అంబర్ చరఖా

నెల్లూరు పోలీసు లైనులవద్ద అంబర్ చరఖా శిక్షణకేంద్రానికి పి. యస్. పి. సతీమణి శ్రీమతి విమలా ఆనందరాంగారు ప్రారంభోత్సవం చేసిరి. దీనికి నెల్లూరు డి. యస్. పి. గారును, సూపరింటెండు, కందుకూరు, కావలి డి. ఎస్. పి. గార్లును హాజరైరి. [illegible]

## కల్తీనేరానికి సుబ్బమ్మకు 2 నెలలు శిక్ష

[illegible]

## క్షయాసుపత్రి డాక్టర్

[illegible]

## వ్యభిచారగృహానికి లక్ష్మయ్య, కన్నమ్మలకు ఒక్కొక్కనెల శిక్ష

[illegible]



దీని తస్సాదియ్యా, ఎంతజాగ్రత్త కుక్కరా బాబూ!
తొక్కినా మెళకువరాలేదు.

చిత్రకారిణి, ఎస్. అన్నపూర్ణాదేవి, (జమీన్ రైతు)

[illegible]

అందరికంటే ఒక జేక్ కాయలో నెలల్లోపల అతి శ్రద్ధగా గర్భస్థమైన కృషి చేసిన శ్రీ రమణవిలాస్ హోటల్ అధిపతి జె. వి. రమణారెడ్డిగారి ఆమోఘకృషి ప్రశంసాపాత్రమైనది.

## త్రాగుడుకేసులు

[illegible]

## పోస్టలు ఉద్యోగుల సమ్మె

[illegible]

## ఆత్మకూరు డాక్టరు ఆదర్శ కృషి

[illegible]

## 7 దూలాలు మాయమైనవా?

"మందాకిని"లో కాలేజిసొత్తు 7 పెద్ద దూలాలు మాయమైనట్లు ప్రకటింపబడ్డది.

దీన్నిగూర్చి మేముగూడ విచారించాము. గహఅయినమాట వాస్తవమే! సుమారు 3 వేల క్రయం వుంటుంది.

అయితే దీన్నిగూర్చి పోలీసు రిపోర్టుగాని, కమిటీలో ప్రసక్తిగాని, చివరకు పి. సి. రెడ్డికి చెప్పడంగాని ఏమీజరగలేదు. ముగ్గురు వాచర్లున్నారు. వీరినెరక్కుండా పోవడానికి ఏ మాత్రం అస్కారము లేదు.

శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారుగాని ఏనుగు సుందరరామిరెడ్డిగారుగాని యిద్దరూ వూళ్ళో లేరు. వారు రాగానే విచారించి తెలుపుతాము.

ఏమైనా ఇది పెద్ద విచిత్రంగా కనిపిస్తుంది!

## ఎలక్ట్రికల్ ఇంజనీయర్ హఠాన్మరణం

[illegible]

## బజారు దరలు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పు. 1.కి రు. 355.0.0 | |
| జి. వి. 24 | ,, | 330.0.0 |
| కేసర్లు | ,, | 250.0.0 |
| ఆకొల్లు | ,, | 245.0.0 |
| తెల్ల కేసర్లు | ,, | 255-0-0 |
| పెంజిబియ్యం | 160 తూములకట్ట | 44. 0.0 |
| ,, 2 వ రకం | ,, | 42.12.0 |
| బొబ్బర్లు | ,, | 420.00. |

వెండి - బంగారు

| | |
|---|---|
| బంగారు పవను | రూ. 71-0-0 |
| పవరక్తు బంగారు | 68-0-0 |
| వెండి తులం | 1-13-0 |

## నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరులో పెన్న ఆనకట్ట క్రింద | 1.6 అ. |
| సంగం ఆనకట్ట ,, పైన | 1.0 అ. |
| నెల్లూరు చెరువు | 8.0 అ. |
| కనిగిరి రిజర్వాయరు | 16.6½ అ. |
| సర్వేపల్లి చెరువు | 4.2 అ. |

## పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి గారి వదాన్యత

చౌకచర్ల పాఠశాల నూతనభవన ప్రారంభోత్సవంలో పెద్దల ప్రశంసలు

[illegible]

## కొత్తపాళెం శిబిరం

[illegible]

మీ అభిమానమైన
అప్-టు-డేట్ టైలర్స్
## క్లాత్ ప్యాలెస్
టెలిఫోన్ : 130.
ట్రంకురోడ్డు - నెల్లూరు
*
## రూపవాణి
ఖటావ్ వాయిల్లో
మీకు కోరినరంగులు
వచ్చియున్నవి.
గజం రూ. 2-12-0.

## దేవాలయం పనికి టెండరు

[illegible]

—కాయల కోటారెడ్డి,
[illegible]

## నెల్లూరు జిల్లాజడ్జి కోర్టులో

ఓ. పి. నెం 58/1957 రు.

(1) బులగానుల నరసారెడ్డి (2) ఆ జయరామ రెడ్డి (3) ఆ గోపాలరెడ్డి (మైనరైనందున) గార్డియను —1.వ పిటీషనరు.

వారి తల్లి సుబ్బమ్మ కున్నూ, వారి విధి క్త సంగ్రీ వెంకటనరసారెడ్డిగారికిన్ని రావలసివుండిన బాకీలు, వారి వార్సులుగా పిటీషనర్లు రాబట్టుకొనవలసిన వారసు సర్టిఫికేటు ఇప్పించమని యీపిటీషనూ దాఖలు చేసియున్నందున అందుకు యెవరికేని యేదేని ఆక్షేపణలున్న యెడల 31–8–57 తేది పగలు 10 గం॥కు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—మేనకూరు ఆదిశేషారెడ్డి—బి॥ అడ్వకేట్.

## నెల్లూరు జిల్లాజడ్జి కోర్టులో

ఓ. పి. నెం 60/1957 రు.

బులగానుల నరసారెడ్డి —పిటీషనరు.

పిటీషనరు తన విధి క్త మైనరు తమ్ముడగు బులగానుల గోపాలరెడ్డి ఆస్తికిన్ని, ఆసామికిన్ని గార్డియనుగా నియమించమని పిటీషను దాఖలు చేసియున్నందున అందుకు యెవరికేని యేదేని ఆక్షేపణలున్న యెడల 31–8–1957 తేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—మేనకూరు ఆదిశేషారెడ్డి—బి॥ అడ్వకేట్.

## గుంటూరు డి॥ ము॥ కోర్టులో

S. C. 582 of 55, E. P. 1355 of 56.

చిట్టా సుబ్బారావు —వాది.

దరిశి పేరయ్య ... —ప్రతివాది.

గుంటూరు డి॥ మంగళగిరి పలు కి॥ లో చేరిన కురగల్లు గ్రామంలోని ప్రతివాది తా॥ జప్తు అయి వేలము కావలసిన స్థిరాస్థి వివరం:-

(1) నెం 339 రు పట్టా దాఖలా డి॥ నెం 271 ½ గుస్తు రూ. 23–1–0 లు శిస్తుగల య 12–28 సెంట్లు మింజుమలె య 0–92 ట్లకు హద్దులు: [తూ] గంగా భ్రమరాంబా మల్లేశ్వరస్వామి వారి యినాం [ద] తోట అచ్చమ్మ వగైరాల భూమి [ప] పుట్ల కాశవాస్తివగైరాలభూమి [ఉ] గోపిశెట్టి బుల్లికోటయ్యవగైరాలభూమి. యీమధ్య రు. 1–12–0 లు శిస్తుగల య 0–92 సెంట్లు శేరిమెరక సదరాస్థిని అస్వాధీన తనఖా పెట్టుమా 26–6–56 తేదీన నెల 1-కి 100-కి రు. 0–12–0 లు చొ॥ వడ్డీతో రు. 600/- లకు ప్రతివాది మాచేటి వెంకటేశ్వర్లుగారికేపేర వ్రాయించి యిచ్చిన తనఖా పత్రం తాలూకుబాకీ రు. 637–15–3 లకు లోబడి సదరాస్థి కిమ్మతు రూ. 250/- లు. వేలం 26–8–57 తేది.

—కోటంరాజు వెంకటసుబ్బారావు, వాదితరఫు అడ్వొకేటు.

## కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. 248 of 54. E. P. 539 of 56.

మాపులూరు జానకిరామిరెడ్డి —వాది.

అడుసుమల్లి వెంకటసుబ్బమ్మ —ప్రతివాది.

యీ సెంబరున యీ క్రింద వివరించిన ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టువారు 22–8–1957 తేదిన బహిరంగముగా యేలము వేయుదురు.

షెడ్యూలు:-కోవూరు తాలూకా రామతీర్థం గ్రామంలో:- నెం 217 రు పట్టా కోరుమాగాణి సర్వే నెం 334 రు య 3–35 ట్లు శిస్తు 13–8–0 లలో య 1–17½ ట్లకు హద్దులు:- [తూ] జలూరు వెంకటస్వామి [ద] దామవరపు సుబ్బారెడ్డి [ప] వెన్నెలగంటి అంజయ్య [ఉ] జలూరు చినకొండయ్య భార్య రామాంజమ్మ. యీ హద్దులలోని య 1–17½ ట్లు. సర్కారు పాట రూ. 1250/- లు.

—వి. వి. శేషగిరిరావు, వాదిఅడ్వకేట్.

# ఇదీ లోకవృత్తం

( 5వ పేజీ కొరవ )

పీక్షించగలిగినంతవరకు యిట్టి తత్వాలనేకం ప్రజలను ఆకర్షించక మానవు. ఎప్పటికప్పుడు కాలానుగుణ్యంగా ఈ 'ప్వాములవార్లలో' కొంత మార్పు వుంటుందిగాని వారు జనాన్ని ఆకర్షించే కారణం మాత్రం ఎప్పటికీ ఏకమే. మానవుడు తన్నుతాను తెలుసుకోడానికి చేసే ప్రయత్నమే ఆ ఏక కారణం.

ఐతే తత్వాలున్నకొద్దీ కలహములుండవలెనా వాటిమధ్య? అక్కేమీ వుండవలసిన పనిలేదు.

కాని ఈ తత్వాలు భౌతికవ్యవహారాలకు సంబంధించివుంటేనూ, వాటిలో రాజకీయాలు మిళితమైవుంటేనూ, తాత్విక సంఘర్షణలు తప్పవు.

రష్యా ప్రపంచంలో వర్తిల్లేతత్వంలోని ముఖ్యాంశం మానవాన్ని ఒకవైపునుమరలించి, ఆ త్రోవనే నిర్మాణం చేసుకుంటూపోవడం. మిగిలిన ప్రపంచంలో వెలిసే తత్వంలోని ముఖ్యాంశం మానసికవికాసం, మనస్వాతంత్ర్యం, అనేకమార్గాలచర్చ, తదుపరి అత్యధిక సంఖ్యాకుల నిర్ణయం యిత్యాది దృక్పథంలోనే ఒకదానికొకటి చుక్కెదురు.

అందుకనే వార్సాసభలో, ప్రతిఅంశం మీదా వివాదం కలిగింది. మార్క్సు తత్వం ప్రపంచాన్ని మార్చడానికి అమోఘమైనది గనుక మిగిలినవారంతా మార్క్సిష్టుల ననుసరించి రావలెననే వాదాన్ని రష్యా, చైనా, తదితర కమ్యూనిష్టుదేశాల తాత్వికులన్నారట. ఇతరులు దీనిని అంగీకరించలేదు.

మార్క్సు తత్వంకంటే గాంధితత్వం మెరుగని ఒక బౌద్ధధర్మ తాత్వికుడు తెలియజేసి, దానిని సమర్థించగా, యితర తాత్వికులు కొందరు బాగుబాగని మెచ్చినారట.

తమదే విజ్ఞానయుక్తమైన తత్వమని మార్క్సిష్టులనడం సబబుకాదనీ, గత అయిదు దశాబ్దాలుగా వైజ్ఞానిక ప్రపంచంలో కలిగిన పరివర్తనను మార్క్సువాదులు పరిగణించలేదనీ ఒకతాత్వికుడన్నాడట.

నిజానికి, నన్నడిగితే ఈ ప్రపంచాన్ని చక్కదిద్దడానికి ఏ ఒక్క తత్వానికీ శక్తి చాలదు. అట్లని, లోకంలోగల తత్వాల నన్నిటినీ కలగా పులగం చేసి, దానిని ప్రసాదిస్తే అది సమ్మతమవుతుందా? అక్బర్ అట్టి ప్రయత్నం చేసి విఫలుడైనాడు.

తత్వాలు మానవుని సృష్టి. మానవులు పరస్పరం కలిగించుకోవడం ఇక అర్థంలేనిపని అని వ్రాకి తోచిననాడు పాతతత్వాలు అట్లా వుంటూ వుండగనే అందరు కలిసి కృషిజేయడానికి కొత్త తత్వాలను వెతుక్కుంటారు.

మనదేశంలో వివేకానందుడన్నట్లు మతం వంటయింటిలోజేరి, కర్మసిద్ధాంతం వికృతరూపంలో చెలామణి అవుతుండెను. కర్మయోగులు, ఋషులు జన్మించిన ఈ దేశానికి ఈగతి ఎట్లు సంభవించెనా అని భావుకులు ఆలోచించి కొత్త మార్గాలను వెతికినారు. తిలక్ కర్మయోగం, గాంధి అనాసక్తియోగం ఇత్యాది తత్వాలు పైకివచ్చినవి. అంతకు పూర్వం దేశాన్ని నిర్జీవంచేసిన సిద్ధాంతాలు అంతట మాయమై పోయినవా? పోలేదు. కాని వాటి వికృతరూపం పోయింది గనక వాటివలన దేశానికి హానికలగలేదు.

అట్లే నేటిప్రపంచంలో కలహయోగం స్థానే సంయుక్త యోగం సంభావం కావలసిన అవసరం కలిగింది. ఈ ఒత్తిడికి రాజ్యాలు సహజీవన మార్గాన్ని అవలంభించినవి. ఇది భ్రాంతి కంగా జరిగిన పరివర్తన. దాని కనుగుణంగా ఆధ్యాత్మిక పరివర్తనను జరిగించవలెనని రాజ్యపాలకులు తాత్వికులను పంపినారు. ఆ తాత్వికులంతా వార్సాలో కూడినారు.

వార్సాసభ భగ్నమైనందున ఆశ్చర్య పడవలసిన పనిలేదు. ఒక్క పర్యాయమే తాత్వికులు ఏకీభావానికి రాగలరా? ఈ సభ చెదిరినప్పటికీ, దీనివల్ల ఒకరి సంగతి మరొకరికి స్పష్టంగా తెలిసిందిగనక ఈసారి దర్పుకు గట్టిపునాది ఏర్పడిందని పరిశీలకులు భావిస్తున్నారు.

కాని, ఈ తత్వాలవల్ల లోకానికి అపకారం కలగరాదని భావిస్తే, ప్రపంచం నేటి అవసరాన్ని బట్టి సంయుక్త యోగ ప్రభావంచేత ఇంకోదారిబట్టి నడుస్తూవుంటే సరిపోతుంది. ఈ తాత్వికులు పస్తుకుంటారు.

విజ్ఞానం విశేషంగా వ్యాపించిన ఈనాటి, ప్రథమంలో వైజ్ఞానికాంశాలను నిరోధించిన పూర్వపు మతాలన్నీ గుప్‌చుప్‌గా పడ్డలేదా?

మన ఇప్పటి ప్రపంచాన్ని కొత్త మార్గాల వెంట నడిపించండి. పాత మార్గాలు పోగానే పాతతత్వాల ప్రభావం పోతుంది. కొద్దిగా వున్నా, అవి చెడుపుచేయజాలవు.

రెండు పాతమార్గాలకు సమన్వయం కుదిర్చి ఒకకొత్తమార్గాన్ని అందులోనుంచి తీయలేవు. వాటినట్లావుంచి కొత్తమార్గాన్ని లోకానికి చూపితే, పాతవి సర్దుకుంటవి. లేదా విరోధిస్తే కాలం వాటికి పాఠం నేర్పుతుంది.

గాంధీజీ మనదేశంలో ఏంజేశాడు. "అస్పృశ్యతా నివారణకై సనాతనులతో జగడం పెట్టుకున్నాడా? లేక అధునికులను, సనాతనవాదులను రప్పించి మీమాంసజేసి పర్యవసానం తేల్చుకున్నాడా? ఏమీ లేదు. తనకు తోచినమార్గాన్ని జనసమ్మతం జేశాడు. నవ్యులను, 'పూర్వుల'లోని సంస్కారప్రియులను, భావుకులను, బుద్ధిమంతులను, అశేషమైన జనాన్నీ కలిపి ఉద్యమం నడిపించాడు. బుర్రలుతిరిగిపోయినవి. కార్యసాధన జరిగింది. ఇప్పటికీ దేశంలో వెనుకచూపుగలవారున్నారు, కొత్తమార్గాన్ని సమ్మతించనివారున్నారు. వుంటేఏం? వారివల్లమనకు అపకారం కలగడంలేదు.

లోకంలోగూడా కొత్తగా పరివర్తనను తేగలవాడు గాంధివంటివాడు ఎవడో రావలెను. అతడు ఏకవ్యక్తిరూపంలో వస్తాడో లేక పదుగురు నవ్యతాత్వికుల రూపంలో వస్తాడో చూడవలసియున్నది.

# ఆంధ్రవార్తలు

(5-వ పేజీ కొరవ)

- బహిరంగంగా ఆఫీసులో ఒక కంట్రాక్టరువద్ద వెయ్యిరూపాయలు లంచంతీసుకున్న ఆంధ్ర పబ్లిక్ సర్వీసుశాఖ ఉపకార్యదర్శి అరెస్టుచేయబడి, జామీను మీద విడుదలయ్యాడు. ఈరు హైదరాబాద్ వుద్యోగట. ఇదిగదా అంచగొండితన నిర్మూలానికి, ప్రజాభిమాన సంపాదనకు మార్గం!

- హరిజన గిరిజన సంక్షేమానికి యీ బడ్జెటులో కేటాయించబడిన సొమ్ము చాలదని అలిగి 28 మంది హరిజన, గిరిజన శాసనసభ్యులు శాసనసభ చర్చలలో పాల్గొనలేదు. స్థితిగతిబట్టి గాక కులాన్నిబట్టి పేదరికాన్ని నిర్ణయించి సౌకర్యాన్ని కల్గించే పాశికపద్ధతికి స్వస్తి జరగాలని తక్కిన సభ్యులు కోరుంటే బాగుండేది.

- గ్రామాధికార్ల జీతాలు, గ్రామపాలన మున్నగువిషయాలు చర్చించుటకు ఆంధ్ర ప్రభుత్వం ఏడుమంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది. రెండు నెలలలో పీరు నివేదిక సమర్పింపవలసి వుంటుంది. ఇందులో ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధికి స్థానంలేదు. ఈ సంఘానికున్న ప్రభుత్వ గుర్తింపు గూడా తొలగిస్తామని రెవిన్యూమంత్రి ప్రకటించారు. పమ్మెను కతిరంగా ఎదుర్కొనగలమని అన్నారు.

- 90 మంది సభ్యులతో ఆంధ్ర ప్రదేశ్ కౌన్సిల్ ను ఏర్పాటుచేయుటకు పార్లమెంటులో ఒక బిల్లు ప్రతిపాదించబడింది.

---

## శివారెడ్డి పద్యాలు

### సమ్మెగాదు దొమ్మి

కమ్యునిష్టుపార్టీ కాంగ్రేసుపార్టీల
మధ్యమిన్నుముట్టె మంటలెగసి
మరల నిన్ను లేదు, మాపోక్కిరిపైతెయ్యి!
రైతువాదరించు దారిలేదు ||

"వండలాదిస్త్రీలు వచ్చేసికోపిమ్మాగ
యిల్లలోకిజొచ్చి హింసపెడితె
పోలీసోసుదూవి సైలెంటుగుంటారు"
సానుభూతో; భయమెు; సాక్షులెవరు?

లేగుంటపాటి కాపుల
బాగామెదపండి, ఏల; భయపడలారే?
వాగుడు గాయలు పాలిటో
కాగలదేముంది? పన్నుగొల్పావ్వడండీ.

◆ ◆ ◆

### ఏ. పి. సి. సి. యధ్యక్షుడు

భీమాగల మగమానివి
నీమాటకు తిరుగులేదు, నీవంటే నే
రోమాలు గర్దరిస్తవి
సామాన్యడవీవా? సర్వసాధివి యే. సీ.

మంచివాక్తి; నైనప్రసిడెంటువయ్యావ
ఏ. పి. సీ. సి కీవు ఏ. సి. తిరిగి.
యైతె వచ్చెపాటి యాలిండ్యకాంగ్రేసు
ఘాన్సునీకు, రైట జారకండి.

◆ ◆ ◆

### డి. ఇ. ఒ.

పాయిన నెల్లూ డి. ఇ. వో.
పుణ్యాత్ముడెవడండీ?
ముందుగా నెగ్రాంట్లు ముట్టినాయి;
ఆ విధంగ జేస్తె మరెయ్యాట్లమాటిం ట్రి?
మరుపవచ్చు పిదప మాస్టరాడు.

◆ ◆ ◆

### లెజిస్లేటివ్ కౌన్సిలు

కౌన్సిలా స్థదంట్నే? కాంగ్రెసుభక్తుణ్ణే
కవిని పేదవాణ్ణే, కర్షకుణ్ణే
నన్ను యీదఫాకు నాంనేటు చెయలేవ
మంత్రి గోపలయ్య! మాటకంట.

---

పసిరికలు - - కామెర్లు
భయపడ పనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

## రైతుమహాసభ

( 3వ పేజీ తరువాయి )

రిస్తూ, మధ్యవర్తులను తీసివేయాలంటూ, దేవాలయ, ధర్మాదాయభూములకు సంబంధించి క్రొత్త మధ్యవర్తులను సృష్టిస్తున్నారని ప్రభుత్వాన్ని శ్రీరామచంద్రారెడ్డిగారు విమర్శించారు. 1951 లో మద్రాసు రాష్ట్రంలో వెయ్యి ఎకరాలకు పైబడిన పట్టాలు 1868 వుండినట్లు తేలినదనీ, అందులో మూడవభాగం మఠాలవారివి, మరొక మూడవవంతు దేవాలయాలకు సంబంధించినవి, పోగా మిగిలిన చేతిమీదనాడు, ఆంధ్ర ప్రాంతాలలో 600 పట్టాలుండిపోయినవనీ, కాని భూసంస్కరణల భీతితో అవన్నీకూడా చీలిపోయినవనీ, అలాంటప్పుడు, గరిష్ట ప్రమాణం అవసరంలేదనీ, యీ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

రైతుల బలం లేకపోతే నేటి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి వుండేవి కావన్నారు. ఉత్తరప్రదేశ్ వగైరా రాష్ట్రాల శాసనసభలను పరిశీలిస్తే, ఆస్తిపాస్తులున్న వారే ఎన్నికయ్యారనీ యీ విషయం ప్రభుత్వం గుర్తించాలని హెచ్చరించారు.

మనరాష్ట్ర మంత్రాంగంలో కొందరు పెద్దరైతులకు అనుకూలంగా వుండే వారున్నారని శ్రీ రామచంద్రారెడ్డిగారు వెల్లడిజేశారు.

కాశ్మీరులో భూసంస్కరణలు విఫలమైన వనీ, ఆహారోత్పత్తి దెబ్బతిన్న దన్నారు.

రు. 3600/- ల కిమ్మత్తుకు పైబడ్డ భూములను వుంచుకొని, మిగతా భూములను ప్రభుత్వానికిస్తేవారు కొనేస్థితిలో లేరన్నారు.

నెల్లూరు కోవూరు తాలూకాలలో ఎకరాకు ఒకటిన్నర, రెండుపుట్లు పండే భూములున్నవనీ, పై గరిష్ట ప్రమాణ సూత్రాన్ని పై రెండు తాలూకాలవారికి వర్తింపజేస్తే 15 ఎకరాలకంటే మించి భూమి రైతువుంచుకోనేదానికి వీల్లేదని, యిది ఎంత బాధాకరంగా వుంటుందో ఆలోచించమని కోరారు.

నెలకొలది జీతాలుపొందే వుద్యోగవర్గము, లక్షలాదిగా సంపాదించే పరిశ్రమాధిపతులు, వ్యాపారస్తులతో సమానంగా తమనుకూడ చూడమని ప్రభుత్వాన్నికోరారు. రెండువేలు, మూడువేలు జీతాలుతీసుకుంటున్న ఐ.సి.యస్. ఆఫీసర్లు దేశసేవకులెలా కాగలిగారనీ, మూడు నాల్గువేల రూపాయలశిస్తు కట్టేరైతులు దేశసేవకులెలా కాదో చెప్పమని ప్రశ్నించారు. కాంగ్రెసు భూసంస్కరణల సంఘం విచారణ సందర్భంలో మాజీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డి, ఆచార్య రంగాగారలు, పై విధముగానే తమ భిన్నాభిప్రాయమును ప్రకటించారన్నారు.

భూకమతాలను భిన్నంజేసి వేస్తే పంటలు తగ్గిపోతాయని, కావున గరిష్ట ప్రమాణం శ్రేయోదాయకం కాదన్న మాజీముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి అభిప్రాయంతో తానూ ఏకీభవిస్తున్నానని శ్రీ రామచంద్రారెడ్డిగారన్నారు.

1957లో పరిస్థితులు తల్లక్రిందైనవనీ, భూసంస్కరణలను వెంటనే ప్రవేశపెట్టాలనే ప్రయత్నమున్నదనీ, దీనిని అరికట్టడానికి ప్రయత్నించాలన్నారు.

గరిష్ట ప్రమాణాలను అమలుజేస్తే, తన కిష్టని, బుద్ధిని వినియోగించి కృషిజేసే రైతులు, వ్యవసాయంలో వుత్సాహం చూపలేరన్నారు.

రష్యాలో సమష్టి, సహకార వ్యవసాయ విధానం విఫలమైందన్నారు. చైనాలో సేద్యం చేయని పెద్దపెద్ద భూస్వాములనుండి భూములను పెరికివేసినారేకాని, సొంతంగా సాగుచేసే రైతులను తాకలేదనీ, వారి భూకమతాల విస్తీర్ణం తగ్గించలేదనీ, మరికొన్ని కమ్యూనిస్టు రాజ్యాలలోకూడా సొంతసేద్యాన్ని తగ్గించలేదనీ, యీ అనుభవాలదృష్ట్యా మనదేశంలో ఎందుకు తొందరపడాలని శ్రీ రామచంద్రారెడ్డిగారు ప్రశ్నించారు.

అనేక లక్షల బంజరుభూములు, చిట్టడవులు, భూదానోద్యమ భూములున్నాయనీ, వీటిని సాగులోకి తీసుకొనివచ్చి, భూవసతి లేనివారికి పంచితే, భూమిమీద ఆకలి చాలవరకు తగ్గిపోతుందన్నారు.

## శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి

హిందూదేశంలో వేదాంతం గురించి ఎంత ఎక్కువగా అందరూ మాట్లాడుతారో, అట్లనే కాంగ్రెసువారు భూసంస్కరణలను గురించి అంతగా మాట్లాడుతున్నారని, శ్రీ మరుపూరు కోదండ రామరెడ్డిగారన్నారు. ఇతర వర్గాల ఆదాయాలకు పరిమితి లేకుండా, రైతుల భూమికి పరిమితి పెట్టాలనడం విచారంగా వుందన్నారు. భూమి లేనప్పుడుగదా సంస్కరణ అని ప్రశ్నిస్తూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద 8 లక్షల ఎకరాలు, సోమశిల ప్రాజెక్టుక్రింద 4 లక్షల ఎకరాలు నెల్లూరు జిల్లాలోనే లభిస్తున్నప్పుడు ఎంతమందికో భూములు యివ్వవచ్చునన్నారు. పరిమితి పెట్టవద్దని, పన్నులు వేసుకోమని చెప్పారు. దున్నేవాడికే భూమి అని కమ్యూనిస్టులన్నట్లు, సొంతంగా సేద్యం జేయించుకొనేవాడి భూమిని అట్లనే వుంచమన్నారు. సేద్యం జేయనివారిని వూడబెరకమన్నారు. మానవ ప్రయత్నాన్ని నిర్బంధపరచడం ప్రపంచంలోని ఏ నీతిలోనూ లేదన్నారు. భూసంస్కరణలు ఆచరణయోగ్యంగా వుండేట్లు చూడమని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ ఈపూరు బలరామరెడ్డి, శ్రీ వాకాటి సంజీవశెట్టి, శ్రీ కేసరి వెంకట్రామయ్య గారలు, భూవసతికి గరిష్టపరిమాణ ప్రతిపాదనను గర్హిస్తూ మాట్లాడారు.

## తీర్మానములు

పిదప శ్రీ రామచంద్రారెడ్డిగారీ క్రింది తీర్మానాలను సభలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

1. భూకమతాలపై గరిష్ట ప్రమాణములను విధించడం, రాజ్యాంగంలోని పౌరులయొక్క ప్రాథమిక హక్కులకు భంగమనీ, వ్యవసాయ రంగంలో అసంతృప్తికీ, సాంఘిక భద్రతలేమికి, ఆర్థిక చిక్కులకు దారితీయగలదనీ, కావున యీ గరిష్ట ప్రమాణ శాసన ప్రతిపాదనను మానవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరారు.

2. గవర్నమెంటు బంజరు భూములను, భూదానోద్యమంద్వారా లభించిన భూములను త్వరగా పంపకంజేసి, తగిన నీటివసతి కల్పగలిగితే, కాలువ భూములను సమానంగా పంచడంద్వారాను చిట్టడవుల సేద్యయోగ్యం జేసితే, భూమిమీద ఆకలితగ్గి, వ్యవసాయోత్పత్తి పెరుగుతుందనీ ప్రభుత్వానికి సూచించారు.

3. ఏ భూసంస్కరణకాని తీసుకొనివచ్చేటప్పుడు, వ్యవసాయిక, పారిశ్రామిక రంగాల, ఉద్యోగవర్గంయొక్క ఆర్థిక సమానత మనస్సులో వుంచుకోవాలని ప్రభుత్వమును కోరారు.

4. ఈ క్రిందివారితో రాయబారవర్గమును ఎన్నుకొని; ముఖ్యమంత్రి, రివిన్యూమంత్రితో, భూసంస్కరణల విషయమై విజ్ఞప్తి సమర్పించాలని తీర్మానించారు.

## రాయబారవర్గం

1. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, 2. శ్రీ బద్దిపూడి వెంకటనారాయణరెడ్డి, 3. శ్రీ పాతికేటి వెంకటస్వామిరెడ్డి, 4. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, 5. శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి, 6. శ్రీ రవి కొండయ్యచౌదరి, 7. శ్రీ యస్. చెంచురామానాయుడు, 8. వాకాటి సంజీవిశెట్టి, 9. పొన్నలూరు వీరరాఘవరెడ్డి, 10. ఈపూరు బలరామరెడ్డి, 11. నూకటి కోదండరామరెడ్డి, 12. పంనిపాటి సుబ్బరామరెడ్డి, 13. రేబాల దశరథరామరెడ్డి, 14. ఉచ్చూరు కృష్ణారెడ్డి, 15. కేసరి వెంకట్రామయ్య, 16. కేతిరెడ్డి బలరామరెడ్డి.

ఇంకా మరికొందరిని కోఆప్టు చేసుకొనుటకు పై కమిటీకి అధికారమొసగబడినది.

శ్రీ నూకటి కోదండరామరెడ్డిగారి వందన సమర్పణతో మహాసభ ముగిసినది.

—మా. వి.

——

## చలనచిత్ర వజ్రోత్సవం

( 4వ పేజీ తరువాయి )

మీదవచ్చిన డబ్బుని ఆయా ప్రాంతాలలో సంస్థలకి విరాళరూపంగా ఇవ్వాలన్న సత్సంకల్పాన్ని గుర్తించి మన ప్రభుత్వం దీనిమీద కూడా వినోదపు పన్నును గుంజుకోకుండా ఉండాలని కోరుతున్నాము. డిస్ట్రిబ్యూటర్స్ కమీషన్‌నికూడా వదయగా డిస్ట్రిబ్యూటర్స్ అధనేతలు తీసుకోకుండా ధారాళంగా వ్యవహరించాలని కోరుతున్నాము.

ఈ "చిత్రమాల"లో ఒక్క "పరమానందయ్య శిష్యులు" మాత్రంలేదు.

### మరొక్కసారి ........

హీరో నాగేశ్వరరావుని ఈ సందర్భంలో మరొక్కసారి అభినందిస్తూ - చలన చిత్ర రంగంలో కలకాలం భాసించి తన పేరుని నిలబెట్టుకోవడమే గాక - తెలుగువాడి సాంఘిక పురోభివృద్ధికి సాంస్కృతిక వికాసానికి దోహదం చెయ్యగల చిత్రాల్ని అందించమని అర్థిస్తున్నాము.

——

## పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

జులై 28 తేదీ మొదలు ఆగష్టు 25 తేదీ వరకు శ్రావణమాసము

### యీ మాసమున వృష్టి

ఆగష్టు 7 తేదీ వరకు, సామాన్యవృష్టి, ఆగష్టు 8 తేదీనుండి 25 తేదీవరకు మంచివృష్టి యుండును.

### అర్ఘ

ఆహారాది సర్వపదార్థాదులు ధరలు పెరుగుచునే యుండును.

### అరిష్ట

పైరులకు చీడ, ప్రజలకు అశాంతికలుగును

### ఆశ్లేషకార్తె

ఆగష్టు 2 తేదీ మొదలు 16 తేదీ వరకు ఆశ్లేషకార్తె

### ఆగష్టు తిధులు

| | | |
|---|---|---|
| 3. శని | అష్టమి | సా. 4–26 గంll వ |
| 4. ఆది | నవమి | మ. 3–10 ,, |
| 5. సోమ | దశమి | మ. 2–16 ,, |
| 6. మంగళ | ఏకాదశి | మ. 1–52 ,, |
| 7. బుధ | ద్వాదశి | మ. 1–58 ,, |
| 8. గురు | త్రయోదశి | మ. 2–10 ,, |
| 9. శుక్ర | చతుర్దశి | మ. 3–40 ,, |

——

### జామీను అప్పుపత్రాలు

* * *

సహకార సంఘాల వుపయోగించే జామీను అప్పుపత్రాలు మావద్ద దొరకును.

* * *

సహకార సంఘాలకు కావలసిన రిజిస్టర్లుగాని - ఫారములుగాని - చెక్కు బుక్కులుగాని చేసి యివ్వగలము.

జమీన్ రైతు ప్రెస్,
నెల్లూరు

పిల్లల లివరు, స్ప్లీన్ వ్యాధులకు

## జమ్మి వారి 'లివర్ క్యూర్'

మా ఖాతాదారుల సౌకర్యానికి, లాభానికి ఈదిగువ కనపరచిన ప్రదేశాలలో ప్రతి మాసం నిర్ణీత తేదీలలో, సలహాలు పొందుటకు మా డాక్టరు అందుబాటులో వుండును.

గమనిక:- ప్రతి ప్రదేశములో సలహా : ఉదయం 9 గంటలనుండి 11 గంటలవరకు, సాయంత్రం 3 గంటలనుండి 5 గంటలవరకు.

| ప్రదేశము: | తేది: | అడ్రసు: |
|---|---|---|
| నెల్లూరు | 6 ఉదయం | అజంతాహోటల్ - ట్రంకురోడ్డు. |
| సికింద్రాబాద్ | 8 ,, | డి. జె. షరీఫ్ అండ్ కో., కెమిస్ట్సు జామ్మాముసీదు. |
| హైద్రాబాద్ | 9 ,, | డి. జె. షరీఫ్ అండ్ కో., కెమిస్ట్సు రెసిడెన్సీరోడ్డు |
| తెనాలి | 12 ,, | కన్యకాపరమేశ్వరీ సత్రం. |
| గుంటూరు | 14 ,, | మెడికల్ స్టోర్సు - కొత్తపేట. |
| మచిలీపట్టణము | 16 ,, | ఆనందఫార్మసీ కెమిస్ట్సు - మెయిన్‌రోడ్డు. |
| రాజమండ్రి | 19 ,, | ఈశ్వరదాసు అండ్ కంపెనీ - మెయిన్‌రోడ్డు. |
| భీమవరం | 20 ,, | ప్రకాష్ సన్సు అండ్ కంపెనీ - మందులషాపు. |

జంషెడ్‌పూర్ : ప్రతి నెల ఆఖరి ఆదివారం ఉదయం - మధ్యాహ్నం ఆంధ్ర డ్రమాటిక్ అండ్ లిటరరి సొసైటీ - సక్చి.

ఖరగ్‌పూర్ : 4 తేది ఉదయం - సాయంత్రం : యునైటెడ్ మెడికల్ స్టోర్సు - కెమిస్ట్సు అండ్ డ్రగ్గిస్టులు, N. T. E. 155, రైల్వేమార్కెటు.

### జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్,

బ్రాంచీలు

గుంటూరు కృష్ణమూర్తిబిల్డింగ్సు, 17/329, నాగేశ్వరరావుపంతులురోడ్డు, గాంధీనగర్ పోష్టు – విజయవాడ - 2.

హోల్‌సేల్‌స్టాకిస్టులు - విజయనగరం సిటీ — 132/1, పాతబజారురోడ్డు - కలకత్తా.

శారీరక - మానసిక -
సమస్త దీర్ఘ రోగాలకు
డా॥ కె. బి. లింగమ్
శ్రీ
సుభాష్ హోమియో వైద్యమ్
16/65, అత్తిలోటు అగ్రహారం - నెల్లూరు

## టెండరునోటీసు

ఈ క్రింద నమూనాపరచిన పనికి, కోవూరు, శ్రీ గానుగపెంట వెంకటనరసారెడ్డి గారి సత్రపు ఎండోమెంట్ మేనేజింగు ట్రస్టీగారు టెండరు పిలుచుచున్నారు. సదరు పనికి టెండరు పెట్టదలచువారు 10-8-1957 తేది సాయంత్రము 3 గంటల లోపల టెండర్లు పై వారికి పంపుకోవలయును. ఎస్టిమేటు, ప్లానులు వగైరా పై వారివద్ద చూచుకోవచ్చును.

పనివివరం:- గానుగపెంట వెంకటనరసారెడ్డిగారి సత్రమునకు తూర్పుభాగము క్రొత్తగా పెంకుటి కొట్టు కట్టుట.

ఎస్టిమేటు మొత్తం రూ. 9500/- లు. డిపాజిట్టు రూ. 400/- లు. పని పూర్తిచేయు కాలము 31-12-1957 తేది.

షరా: డిపాజిట్టు ముందుగా ట్రస్టీగారివద్ద చెల్లించి, రశీదు పొందవలయును.

పై ఎస్టిమేటు మొత్తములో నూరు రూపాయలకు 10 రూపాయల వంతున సత్రపులాభం క్రింద తగ్గించబడును.

పై షరతులకు లోబడి టెండరు దాఖలు చేసుకోవలయును.

కోవూరు 1-8-57. — పాదళ్ల శ్రీరాములరెడ్డి. ట్రస్టీ.

## దేవాలయంపనికి టెండర్లు

చిల్లకూరు, శ్రీ చెన్నకేశవస్వామివారి బూదనం గ్రామంలోని గర్భకుండిగా బావిని కాలువ మరమ్మత్తులుగాను, కలుజు, తూములు, మట్టిపని వగైరా పనులు చేయుటకుగాను ఎండోమెంటు బోర్డువారు రూ. 3200/- లు శాంక్షను చేసియున్నారు. మరియు, చిల్లకూరులో వేంచేసియుండు శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవాలయ భవనము, ప్రహరీగోడ, ముఖద్వారం, తదితర రిపేర్ల నిమిత్తం ఎండోమెంటు బోర్డువారు రు. 2200/- లు శాంక్షను చేసియున్నారు. గాన, యీ రెండు పనులకు సంబంధించి 10-8-1957 తేదిన శనివారము సా॥ 4 గం॥లోగా సీల్డు టెండర్లు ప్రతి పనికి రూ. 100/- లు చొప్పున డిపాజిట్టుతో యీ క్రింది అడ్రసుకు పంపుకోవచ్చును.

గిద్దలూరు జయరామరెడ్డి,
మేనేజింగు ట్రస్టీ.
శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం, చిల్లకూరు,
(గూడూరు తా॥ నెల్లూరుజిల్లా.)

## కర్నూలు డి॥ జడ్జీ కోర్టులో

A. S. No. 209 of 1956.

మద్దాల సుబ్బరాయుడు —అపిలెంటు.

(1) షేకు అబ్దుల్ మసీదు (2) షేకు ఖాదర్‌బీ (3) షేకు మస్తాన్ (4) షేకు చిన్న మస్తాన్ 2 to 4 సా॥ - మార్కాపురం—రెస్పాండెంట్లు

2, 3, 4 రెస్పాండెంట్లకు నోటీసు:

మార్కాపురం డి॥ ము॥ కోర్టు O. S 139/54 లో 12-3-56 తేదీగల డిక్రీ, జడ్జిమెంటుపైన అపిలెంటుగారు అప్పీలు దాఖలు చేసి వుంటున్నారు. యీ అప్పీలు 31-8-1957 తేదీకి వాయిదా వున్నది. ఆనాడు మీరు హైకోర్టులో హాజరు కావలసినది. లేనియెడల సదరు అప్పీలు మీ గైరుహాజరుగా తీర్మానించబడును.

—ఆర్. వెంకటరావు, అపిలెంటు అడ్వకేటు.

## స్టాలిన్ నిజస్వరూపం

(9వ పేజీ తరువాయి)

పేర్కొనబడిన వారివద్దనుండి తాము చేసిన నేరాలు అంగీకరిస్తున్నట్లు వాఙ్మూలం తీసుకోవడమనేది స్టాలిన్ కనిపెట్టిన క్రొత్తమార్గం. ముద్దాయీలను నానా విధాల హింసించుట ద్వారా, తాము నేరాలు చేసినట్లు ముద్దాయీలను ఒప్పించి, ఆ విధంగా వాఙ్మూలాలు తీసుకోవడం జరిగేది.

మొట్టమొదట స్టాలిన్ యీ పద్ధతులను ట్రాట్స్కీ, జినోవీవ్, బుఖారిన్ వర్గీయులపట్ల ప్రయోగించాడు. ఆటుపిమ్మట నిజాయితీపరులైన కమ్యూనిస్టుపార్టీ సభ్యులపట్లకూడా అదే విధానం అమలుజరిపాడు. తత్ఫలితంగా విప్లవకాలములోను, ఆటుపిమ్మట అంతర్యుద్ధంలోను, తర్వాత సోవియట్ భూమిని పారిశ్రామికంగా అభివృద్ధి పరచుటలోను కష్టించి పాటుబడిన సహచరులు నశించిపోయారు. వారిలో కొందరు తమ జీవితకాలంలో కొన్ని సందర్భముల్లో పార్టీవిధానాలను వ్యతిరేకించిన వారైనప్పటికీ, వారిని హత్యచేయించవలసిన ప్రబల కారణములు యేమీ లేవని కృశ్చేవ్ నొక్కిచెబుతూ, అట్టివారిలో అనేకులు లెనిన్‌కు సహచరులుగా వుంటూకూడా కొన్నిపొరబాట్లు చేసినపుడు అతడు వారిని స్టాలిన్ వలె హతమార్చలేదని, వారిని ఒప్పించి తనవైపుకు తిప్పుకొని, పార్టీ సభ్యులుగా, సహచరులుగా నిలుపుకున్నాడని వెల్లడించాడు.

ఉదాహరణకు అక్టోబరు విప్లవ రహస్యములనుగూర్చి సెంట్రల్ కమిటీ సభ్యులు యిరువురు ముందుగానే వెల్లడిచేసి పార్టీ ద్రోహమునకు తలపడినప్పటికీ లెనిన్ వారిపట్ల నిరంకుశాధికారం ప్రదర్శించలేదు; వారిని అరెస్టుచేయించి తుపాకిగుండ్లకు బలియివ్వవలెనని వుత్తర్వు చేయలేదు. పోగా విప్లవానంతరం వారు యిరువురికి ప్రముఖ అధికార పదవులు యివ్వబడినవి. వారు వాటిని బాధ్యతాయుతంగా నిర్వహించారుకూడా.

ఇక ట్రాట్స్కీ వర్గీయులు కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకులైన మధ్యతరగతులవారు కాదని, వారిలో అనేకులు పార్టీ మేధావులు, కార్మిక తరగతినుండి వచ్చినవారు వున్నారని కృశ్చేవ్ అంగీకరించాడు. ఆ వర్గమునకు చెందినవారిలో అనేకులు శ్రామిక ప్రజల వుద్యమాల్లోను, పిమ్మట అక్టోబరు విప్లవంలోను, ఆటుతర్వాత సోషలిస్టు సమాజనిర్మాణంలోను ప్రముఖపాత్రలను నిర్వహించారు. కొన్నిరోజులకు వారు ట్రాట్స్కీ నాయకత్వం వదలిపెట్టి లెనిన్ పద్ధతులను స్వీకరించారు. కాని స్టాలిన్ వారిని విడిచిపుచ్చలేదు. లెనిన్ బ్రతికివుండినట్లయితే వారినందరిని హతమార్చుటకు అంగీకరించేవాడు కాదని కృశ్చేవ్ గట్టినమ్మకం.

అంత మాత్రంచేత లెనిన్ కరుణామయుడనికాదు - అతని హయాంలోకూడా దారుణ సంఘటనలు జరుగకపోలేదు. కాని అట్టిసందర్భములు విప్లవ ఘాతుకులకు, వర్గవిరోధులకు మాత్రమే పరిమితం చేయబడినట్లు, పార్టీలోని అంతరంగిక ప్రతిపక్షులపట్ల (స్టాలిన్ వలె గాకుండా) సహనం ప్రదర్శించినట్లు కృశ్చేవ్ వివరిస్తూ, స్టాలిన్‌లో అట్టి తెలివితేటలు శూన్యమని, కేవలం పశుబల ప్రయోగంపై ఆధారపడేవాడని కృశ్చేవ్ ఆరోపించాడు.

ఈ విధంగా ఒకడు (అనగా స్టాలిన్) నిరంకుశ ప్రవర్తనకు అలవాటు పడడంవల్ల పార్టీలోని ప్రముఖులు మరికొందరిలోకూడా యీ లక్షణాలు తలెత్తినవి. కాని యింత దారుణ పద్ధతులుకూడా పార్టీ కార్యకర్తల మధ్యకాని, శ్రామిక ప్రజల మధ్యకాని ఐకమత్యమును చేకూర్చలేకపోయినవి. పైగా ప్రజలు, పార్టీ వర్కర్లు అనుక్షణము తమ ప్రాణాలకు భద్రతలేదను భీతితో తల్లడిల్లుతూ నిస్పృహకు లోనై పోయారు.

### పార్టీసభలు, సమావేశాలు

స్టాలిన్‌కు ముందు లెనిన్ నాయకత్వం క్రింద పార్టీ మహాసభలు, సెంట్రల్ కమిటీ సమావేశాలు నిర్ణీత కాలంలో జరుగుతూ వచ్చాయి. అసాధారణ పరిస్థితులు యేర్పడినప్పటికీ లెనిన్ పార్టీ ప్రతినిధులను తోసిరాజని చేసిన ముఖ్య నిర్ణయాలంటూ యేమీలేవు. ముఖ్యంగా కేంద్ర సంఘ సభ్యుల సలహాలు అంగీకారం లేనిదే, ఎట్టి చర్యలనూ ఉపక్రమించేవాడు కాదు. ఈ పద్ధతివల్ల లెనిన్‌లో మితిమీరిన వ్యక్తిత్వం లేదని బుజువు చేయబడింది. అందరూ సమష్టిగా నిర్ణయాలు చేయవలెనని, వాటిని ఆమోదించి, ఆచరణలో పెట్టవలెనని అతడిఆశయం. అంతేగాక సమావేశం జరుగుతున్నప్పుడు ప్రతిఒక్క సమస్యమీద సభ్యులందరూ తృప్తిగా చర్చించవలెనని కోరేవాడు.

స్టాలిన్ హయాంలో యివన్నీ తలక్రిందులైనవి. పార్టీ 16వ మహాసభ 1930 సం॥లో జరిగింది. తర్వాత 4 సంవత్సరములకు 1934లో 17వ మహాసభ, దానితర్వాత 5 ఏండ్లకు 1939లో 18వ మహాసభ జరిగినవి. అక్కడి నుండి పరిస్థితి మరింత అధ్వాన్నమయింది. అనగా తర్వాత 13 ఏండ్లవరకు యే మహాసభ యేర్పాటు చేయబడలేదు. 1952 సం॥లో పార్టీ 19వ మహాసభ హఠాత్తుగా యేర్పాటు చేయడం జరిగింది. కాని దానిలో చర్చలకు అభిప్రాయప్రకటనలకు అవకాశం లేకపోయింది. ఆవిధంగా 13 ఏండ్లు స్టాలిన్ సెంట్రల్ కమిటీనికూడా సంప్రదించ లేదు. ఇందుకు ఉదాహరణగా కృశ్చేవ్ 1941 సం॥ అక్టోబరులో జరిగిన ఒక సంఘటనను పేర్కొన్నాడు. అప్పటికి ద్వితీయ ప్రపంచసంగ్రామం ప్రారంభమైంది. రష్యాపైకి శత్రుసైన్యాలు తెరలుతెరలుగా వచ్చి పడుతున్నవి. మాస్కో నగరం శివార్లలో భీకరసంగ్రామం ప్రారంభమైంది. ఈ పరిస్థితినిగూర్చి చర్చించుటకు సెంట్రల్ కమిటీ సమావేశం ఒకటి యేర్పాటు చేయబడింది. రష్యా నలుమూలలనుండి ఆ కమిటీసభ్యులు మాస్కోకు వచ్చారు. ఓపిగ్గా రెండురోజులు కాచుకొని కూర్చున్నారు. కాని సమావేశం జరిగే సూచనలు కనుపించలేదు సరిగదా, కనీసం వారితో మాట్లాడుటకైనా స్టాలిన్ అంగీకరించలేదు. ఈ విధంగా అతడు ప్రవర్తించుటకు కృశ్చేవ్ చెప్పిన కారణాలు ఏమిటంటే (1) స్టాలిన్‌లో బయలుదేరిన దౌర్బల్యం. (2) స్వతఃసిద్ధమైన అహంకారం. (స్టాలిన్ ప్రపంచమంతా శ్లాఘించిన రీతిగా అంత ధైర్యసాహసములు కలవాడు కాదని మొట్టమొదటనే ట్రాట్స్కీ చెప్పివున్నాడు. కృశ్చేవ్ ఉపన్యాసంలో ముందుముందు యిట్టివిషయాలు అనేకం వెల్లడి చేయబడగలవు.) పార్టీ అంతరంగిక వ్యవహారాలలో రాగల యిట్టి పరిణామాలనుగూర్చి ట్రాట్స్కీ ముందుగానే ఊహించగలిగాడు. స్టాలిన్‌తో విరోధం ప్రబలకముందే అతడు 1904 సం॥లో ఒక హెచ్చరికచేస్తూ, పోను పోను శ్రామికప్రజల స్థానమును (కమ్యూనిస్టు) పార్టీ, తర్వాత పార్టీస్థానమును కార్యక్రమము, పిమ్మట కార్యక్రమమును సెంట్రల్ కమిటీ, చిట్టచివరన సెంట్రల్ కమిటీస్థానమును ఒకనియంత ఆక్రమించగల ప్రమాదంవున్నదని చెప్పాడు. ఆ దేమాటలను కృశ్చేవ్ తన ఉపన్యాసంలో స్మరిస్తూ యిలా అన్నాడు: "సెంట్రల్ కమిటీ సభ్యులతో సంప్రదించకుండా, ఆ కమిటీ పేరుతో తనచేతుల్లోనికి తీసుకొని అధికారమును స్టాలిన్ ఎలా దుర్వినియోగపరిచినదీ యిలాంటి సంఘటనలు అనేకంవున్నవి. కమిటీ పేరిట సోవియట్ ప్రభుత్వ వ్యవహారాలనుగూర్చి, పార్టీ విధానాలనుగూర్చి తను వ్యక్తిగతంగాచేసిన నిర్ణయాలను అయినా కనీసం మాటవరసకు కమిటీ సభ్యులకు స్టాలిన్ చెప్పేవాడుకాదు." ఆ విధంగా తన అక్రమ ప్రవర్తనను గూర్చిన వివరాలు, దానిఫలితంగా జరిగిన దారుణ సంఘటనలను స్టాలిన్ తన హయాంలో వెల్లడిగాకుండా అణిచి పెట్టగలిగాడు.

సోవియట్ రష్యా వ్యవస్థ ఆవిధంగా శ్రామికవర్గ నియంతృత్వముతో ప్రారంభింపబడి, క్రమ క్రమంగా శ్రామిక వర్గంపై నియంతృత్వంగా పరిణమించింది. (సశేషం)

## గ్రామోద్యోగులు

(3-వ పేజీ తరువాయి)

నించిన విధంగా 15 తేది జమాబందికి ఎవ్వరూ హాజరుకాలేదు. కొందరు గ్రామోద్యోగులనైనా హాజరుపెట్టుటకు జరిగిన ప్రయత్నం విఫలమైంది. నెల 19 తేది 'ఆంధ్రపత్రిక'లో ప్రచురింపబడిన గ్రామోద్యోగుల విజ్ఞప్తి ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. యీ ప్రకటన చేసినవారు సంఘ తీర్మానములను అంగీకరించినవారునూ, జమాబందికి హాజరుకానివారునూ అయివున్నారు. అట్టి ప్రకటనలను చూచి మోసపోవద్దని రాష్ట్రసంఘ ఆదేశాన్ని అనుసరించమని సోదర గ్రామోద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

—యస్. రాజారావు

## రాజీనామాలకు ఆత్మకూరు సంఘ నిర్ణయం

ఆత్మకూరు తాలూకా గ్రామోద్యోగుల సమావేశం నెల 19 తేది శ్రీ కె. యల్లప్ప శర్మ గారి అధ్యక్షతన జరిగింది.

29-7-57 నుండి జరుగబోవు జమాబందికి ఒక్కరుకూడా హాజరు కాకూడదని; రాష్ట్ర సంఘసూచన వచ్చువరకు జీతాలు తీసుకోకూడదని; రాష్ట్ర సంఘ ఆదేశానుసారం తాలూకాలోని గ్రామోద్యోగులెల్లరు తమ రాజీనామాలను కార్యదర్శికి అందజేయాలని కోరుతూ తీర్మానించబడింది.

—చప్పిడి చలమయ్య

## రాపూరు జమాబంది

29 తేది జమాబంది జరుగుతుందని 28 తేది తెలియబరచారు. జమాబందిసిబ్బంది మామూలువలె ముందుగాలేరు. 29 తేది సాయంత్రం 3 గంటలకు జమాబంది ఆఫీసరుగారు హాజరై, కార్యక్రమం ప్రకారం గ్రామాధికార్లను పిలిపించారు. కాని జమాబందికి తయారుగావడానికి ఒక వారంరోజుల వ్యవధైనా అవసరం. ఒక్కరోజు ముందుగా మాత్రం తెల్పి, హాజరుకాలేదందుకు "మిమ్ములను ఎందుకు బర్తరఫ్ చేయకూడదు" అని నోటీసులివ్వడం న్యాయంగాదు. వ్యవధి లేనందునను, అందరూ సమ్మెలో వున్నందునను జమాబందికి ఒక్కరూ హాజరుకాలేదు. ఆర్. డి. ఓ. గారిచ్చిన నోటీసులనుగూర్చి ఆలోచించుటకు తాలూకా గ్రామాధికార్ల కర్ణాల సమావేశం 14-8-57 తేది రాపూరులో జరుగును.

— పెనుబల్లి వీరరాఘవయ్య,
తాలూకా సంఘ కార్యదర్శి

శాసనసభలో నెల్లూరు సభ్యుల ప్రసంగాలు

# విద్యుచ్ఛక్తిశాఖలో అవినీతి: ఏ. సి. నిశిత విమర్శ

### శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి

ఆంధ్ర శాసనసభలో విద్యుచ్ఛక్తిశాఖ పద్దుపై చర్చలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ప్రసంగిస్తూ విద్యుచ్ఛక్తిశాఖలో నానాటికీ మితిమీరుతున్న అవినీతి,దుబారాను నిశితంగా విమర్శించారు. ఈ శాఖలో పెరుగుతున్న ఖర్చుకూ, సాధిస్తున్న అభివృద్ధికీ ఎక్కడా పొత్తులేదన్నారు. ఇటీవల ఆంధ్రప్రభుత్వం అయిదున్నరకోట్ల రూపాయలకు విద్యుత్ పరికరాలను తెప్పించిందనీ, సరుకు చేరినతర్వాత చూస్తే నాలుగున్నర కోట్లరూపాయల సామానేవుందనీ వెల్లడిచేశారు. కోటిరూపాయలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఇదొక పెద్దకుట్ర అని ఆయన ఆరోపించారు. విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీరుగారి అవినీతిని గురించి ఏడాదిన్నరకిందట తాను వ్రాతమూలకంగా అప్పటి ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారికి ఫిర్యాదుచేసినా దాని కింతవరకు జవాబులేదన్నారు. సింహాద్రిలో రాగితీగను దొంగిలించిన పేరిశాస్త్రికి ప్రమోషన్ వచ్చిందనీ, దాని ఆచూకీతీసి దొంగతనాన్ని పట్టుకున్నవారిని అణచివేశారనీ, ప్రభుత్వం యిట్లా ప్రవర్తిస్తే కష్టపడి నిజాయితీగా పనిచేయాలన్నవారికి చాలనిరుత్సాహం కలుగుతుందనీ, పేరిశాస్త్రిలాంటి వారిపనే బాగుందనే భావం ప్రబలుతుందన్నారు.

◆ ◆ ◆

### శ్రీ దివి కొండయ్య

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రివిన్యూపద్దుపై చర్చప్రారంభమైనప్పుడు శ్రీ దివి కొండయ్య చౌదరిగారు మాట్లాడుతూ, భూసంస్కరణల విషయంలో త్వరపడి ఎట్టిచర్య తీసుకోరాదని గట్టిగా కోరారు. రష్యా, చైనావంటి దేశాలలో త్వరపడి భూసంస్కరణలు అమలు పరచారనీ, ఆ దేశాలలో యిప్పుడు సొంతసేద్యానికి వ్యవసాయదారులకు భూములు విడిచిపెట్టబడుతున్నవన్నారు. ఆయన ఇంకా యిట్లా అన్నారు.

"ప్రజలలో యితర ధనికవర్గాలైన డాక్టర్లు, లాయర్లు, పరిశ్రమదారులు మున్నగువారిని విడిచిపెట్టి మొట్టమొదటగా వ్యవసాయదారుల విషయంలో సంస్కరణలు తీసుకొని రావడం సాంఘిక న్యాయం కానేరదు. ప్రజల్లోని ఆ వర్గాలవారు ప్రతినెల వేలకువేల ధనాన్ని సంపాదించి, తమ బిడ్డలను యూనివర్శిటీ విద్యవరకు చదివించుకొంటున్నప్పుడు వ్యవసాయదారులకుకూడా అట్టి హక్కును అనుభవించడానికి అభ్యంతరమెందుకు? ఇప్పుడు వుద్దేశింపబడుతున్న భూసంస్కరణలు ప్రవేశపెట్టబడితే రైతులు నాశనమైపోతారు. రైతుకుటుంబాలలో భావితరాలవారికి ఆస్తిపాస్తులేమీ మిగలవు. ఇది సాంఘిక న్యాయం కాదు. సాంఘిక అన్యాయం.

"ఆంధ్రప్రదేశ్ లో రైతుల బలమే కాంగ్రెసు పార్టీబలం. అందుచేతనే కాంగ్రెసుకు, రైతులకు మధ్యగల సత్సంబంధాలను చెడగొట్టడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెసును, రైతువర్గాన్నికూడా నాశనంచేయడం వారిలక్ష్యం.

"భూవసతిలేని పేదవర్గాలకు బంజరు భూములను పంచిపెట్టినందువల్ల అధికోత్పత్తి జరగగలదనడం సందేహాస్పదం. నేనుదాదాపు వెయ్యిఎకరాలను పేదప్రజలకు పంచిపెట్టాను. కాని వారిలో ఒక్కరుకూడా భూములను సాగుచేసిన పాపాన పోలేదు" అన్నారు.

కొన్ని రాజకీయపక్షాలు గ్రామోద్యోగులను ప్రోత్సహిస్తున్నవనిచెప్తూ, ప్రభుత్వంతో సహకరించి తమకోర్కెను సాధించుకోవాలని గ్రామోద్యోగులకు విజ్ఞప్తిచేశారు.

చిన్న జమీందారులకు త్వరలో నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు.

◆ ◆ ◆

### శ్రీ దిరిశాల వెంకటరమణారెడ్డి

భూస్వామ్య సంస్కరణల విషయంలో శ్రీ కొండయ్యచౌదరిగారి వాదనను శ్రీ రమణారెడ్డిగారు సమర్ధించారు. రివెన్యూశాఖ పరిస్థితి నత్తనడకగా వుందన్నారు. కొన్ని సందర్భాలలో అధికారులు కావాలని ఆలస్యంచేస్తున్నారన్నారు. లంచగొండితనం బాగా పెరిగిపోయిందన్నారు. ఒక శాసనసభ్యుడు సాధించుకోలేని పనులు, అధికారులకు లంచాలిస్తే జరిగిపోతున్నాయన్నారు. సకాలంలో చెరువులు మరమ్మతులు సాగడంలేదన్నారు. మొత్తం ఆదాయంమీదపన్నులు విధించాలని సూచించారు.

◆ ◆ ◆

### శ్రీ బస్వారెడ్డి శంకరయ్య

నెల్లూరుజిల్లాలో చెరువు లోతట్టు భూములను సాగుచేసుకుంటున్న శివాయి జమాదారులను — ఒక నిర్ణీత హద్దుదాటినవారిని భూములు విడిచిపొమ్మని తిరిగి వుత్తరువులు జారీచేసినందువల్ల వందలాది శివాయి జమాదార్లు భూములు కోల్పోవలసి వుంటుందన్నారు.

కొన్ని గ్రామాలలో ఇనాం భూములపై హక్కుకలిగిన రైతులకు రక్షణ కల్పిస్తామని మంత్రిగారు హామీయిచ్చారు కాని నెల్లూరుజిల్లాలో 81 గ్రామాల్లో 30 వేల ఎకరాలు సాగుచేసుకుంటున్న రైతులకు ఎవిక్షన్ నోటీసులు జారీచేశారనీ, యీ భూములను తిరిగి యినాందార్లకు అప్పగించాలని ప్రభుత్వం చూస్తున్నదన్నారు.

◆ ◆ ◆

### శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి

ఇరిగేషన్ పద్దుపై మాట్లాడుతూ, చిరకాలంగా నెల్లూరు మండలీయులు ఆందోళన చేస్తున్న సోమశిలప్రాజెక్టు నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు కోరారు. తూపిలి చెరువు, మరిప్పల్లిమడుగును మరమ్మతు చేయించవలసి నదిగాను; 6 వేల ఎకరాలకు సాగుకు తీసుకురాగల పాములకాల్వ ప్రాజెక్టును త్వరగా శాంక్షన్ చేయించాలని కూడా కోరారు.

◆ ◆ ◆

### శ్రీ సానికొమ్ము కాశిరెడ్డి

ఎక్కువ ఖర్చయ్యే పెద్ద బహుళార్థసాధక ప్రాజెక్టులను నిర్మించేదానికంటే, తక్షణావసరాల నిమిత్తం అనేక చిన్నచిన్న నీటివసరులను ప్రారంభించాలని కోరారు. సోమశిల ప్రాజెక్టును వెంటనే నిర్మించాలని కోరారు. గోదావరి నదిపైకూడ పెద్ద ప్రాజెక్టును కట్టాలని కోరారు. వంశధార ప్రాజెక్టుస్కీమును యింకా రూపొందించనందులకు విచారం ప్రకటించారు.

◆ ◆ ◆

### శ్రీ స్వర్ణ వేమయ్య

సాంఘిక సంక్షేమశాఖ పద్దుపై చర్చను ప్రారంభిస్తూ, లేబరుకోర్టులు తీర్పులు యివ్వడంలోను, తీర్పులను అమలుపరచడంలోనూ ఆలస్యం జరుగుతున్నదనీ, ఫ్యాక్టరీలలో ప్రమాదాలసంఖ్య ఎక్కువైందనీ, విమర్శించారు. కార్మికుల గృహనిర్మాణ పథకాలకు ప్రత్యేకించిన రు. 20 లక్షలు ఖర్చుచేయబడలేదన్నారు. మైకాగనులలో కార్మికుల పరిస్థితి అసంతృప్తికరంగా వుందన్నారు. వ్యవసాయ కార్మికులకు సంబంధించి, కనీస వేతనాలచట్టమును డెల్టాప్రాంతాలకు వర్తింపచేయాలని కోరారు. హరిజనులకు సంబంధించి రిజర్వేషను అనుకున్న ఫలితాల నివ్వలేదన్నారు. ప్రభుత్వశాఖలలో కీలకస్థానాలలో చాల కొద్దిమందిమాత్రమే హరిజనులున్నారని చెప్పారు.

---

## శ్రీమద్రామాయణం

(౨-వ పేజీ తరువాయి)

సీతయు, లక్ష్మణుడు నావెంట వచ్చుటకు పయనమై యున్నారు. నేను వారిని వలదని వారించినను వారు సమ్మతింపలేదు. మా ముగ్గురకు మీ ఆశీర్వచనము లొసగి సెలవిచ్చి పంపగలందులకు తమ్ము ప్రార్థించుచున్నాను" అని పలికెను. అంత దశరథుడు "రామా! నేను కైకేయి వరములొసంగి మోసపోతిని. కాని నీవేల నామాటలను లోను కావలయును. నీ భుజపరాక్రమముతో ఈ సింహాసనమునుండి నన్ను క్రిందికి ఈడ్చి యువరాజువై రాజ్యపాలన గావింపుము," అని తన హృదయావేదనను వెల్లడించెను. తండ్రిమాటలకు పరమధార్మికుడైన శ్రీరాముడు "ప్రభూ! నాకు రాజ్యపాలనయందు, రాజ్యాధిపత్యమునం దభిలాష లేదు. తాము పుణ్యమూర్తులు. ఇంకను వేలకొలంది సంవత్సరములు మీరే రాజ్యపాలన గావింపుడు. నా నిమిత్తము మీరు అసత్యదోషమునకు పాలు కావలదు. నేను అడవులకుపోయి పదునాలుగు వత్సరములు సునాయాసముగా వనవాసముచేసి తిరిగివచ్చి మీ పాదములపై వ్రాలెదను. నన్ననుగ్రహింపుము స్వామీ!" అని దీనముగా పలికెను.

దశరథుని వాంఛ అడియాసయయ్యెను. సత్యపాశబద్ధుడై చేయునదిలేక రాముని గాంచి "నాయనా! మన రాజవంశమునకు ప్రతిష్ఠను గొనితెమ్ము. వెళ్ళి, ఎట్టిహానిలేకుండ మరల తిరిగిరమ్ము. నీకు దారిలో ఎట్టి హానిలేకుండ మరల తిరిగిరమ్ము. నీకు దారిలో ఎట్టి అపాయము సంభవింపరాదు. ధర్మమును అవలంబింపుము. అచంచలస్వభావము కలవాడవు; స్థిరమనస్కుడవు; గాన నీ బుద్ధిని మార్చుట అశక్యము. రామా! నా కడపటి విన్నపము. నీవు ఇప్పుడే ప్రయాణమై పోవలదు. ఈ ఒక్కరాత్రిపూట నాతో ఉండుము, అని వేడుకొనుచున్నాను. నన్ను కండ్లార నిన్ను చూడనిమ్ము; రేపు ఉదయమే పయనమగుదువు. కుమారా! అడవులకు పోవుట నాకేకోశమున ఇష్టములేదు. నివురుగప్పిన నిప్పువలె ప్రవర్తించిన కైకేయి దుష్టమగు తలంపుల నెరుగలేక ప్రమాణము చేసితిని. నేను మోసపోతిని; నా సత్యపాలనకు దోషము రాకుండ నీవు కూడ కైకేయి కోరిక సఫలము చేయుటకు పూనుకొన్న ఉత్తమ పురుషుడవు, నీవంటి సుపుత్రుడు, ఈ ప్రపంచమున మరియొకడు లేడు. నాయనా! నేను సత్యము పలుకుచున్నాను. ఇది యేమి గొప్పవింతకాదు. శ్రేష్ఠపుత్రుడు వృద్ధజనకుని సంగతులు విచారించుట సహజమైనదియే. ఇందు ఆశ్చర్యమేమియు లేదు." అని చెప్పుచు కన్నీళ్లు విడిచెను.

——

(సశేషము)


కుష్ఠు - బొల్లి
సర్వమేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
రెడ్డి & కో
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు : గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.
బ్రాంచి : కాపువీధి, నెల్లూరు.



సంతృప్తిని - సౌందర్యాన్నీ
రెంటినీ ఇవ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు








పక్షవాతానికి
PARALYSISCURE (Regd.)
(Trade Mark No. 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్ముల విముక్తి చేస్తుంది.
పోస్టేజి సహా మందు 8—13—0
డాక్టరు బొమ్మా జితేంద్ర
నెల్లూరు


జమీన్ రైతు చందా


| | |
|---|---|
| సంవత్సరానికి | 6—8—0 |
| అర్ధ సంవత్సరానికి | 3—8—0 |
| విడి ప్రతి | 13 నయాపైసలు |

# నాగేశ్వరరావు చలనచిత్ర వజ్రోత్సవ సంరంభం

మల్లార్

స్కూల్లో చదువుకొంటూండే రోజుల్లోనే నాగేశ్వరరావుకి నాటకాలమీద ఎంతో మోజు వుండేది. చిన్ననాటినుంచీ అతనిలో పాదుకొనివున్న నాటక కళాభిమానమూ; వయస్సుతోబాటే పెరుగుతూవచ్చిన కళాభినివేశమూ; వివిధ పాత్రల్ని ఆకళింపుచేసుకొని ఉచితరీతిని ప్రదర్శించడంలో ఉన్న అతని ఆవేశమూ; చెప్పదగిన మంచితనమూ; విలక్షణమైన వ్యక్తిత్వమూ — అతన్ని కళాకారుణ్ణి చేశాయి; చిత్రసీమలో ఎన్నదగిన వ్యక్తినిచేశాయి; ఒక శక్తిని చేశాయి. స్కూలులోని విద్యార్థిగా జటిలమైన చిత్రణవున్న చంద్రమతిపాత్రని నిర్వహించడం, పెళాన్ని అనిపించుకోవడం అంటే సులభమైన విషయంకాదు. షష్ఠఫారం చదువుకొంటూన్న పసివాడు ఆ పాత్రని - అసలు నటించడానికి సన్నద్ధుడు కావడమే విశేషం అని చెప్పాలి. చిన్ననాటినుంచీ చాలా స్త్రీ పాత్రల్ని నిర్వహించినవాడు - ఈనాడు ఆంధ్ర చలనచిత్ర రంగంలో ప్రముఖ నాయకస్థానాన్ని పొందుతాడని అనాడెవరూ ఆశించివుండరు. స్థానం నరసింహారావుని సైతం మెప్పించిన ఆడవేషాల్ని ఆయన ప్రక్కనే వేసిన నాగేశ్వరరావు, నటనారంగంలో ఈనాడు ఒక కొత్త పుంతని తొక్కాడు — ఒక చరిత్రని సృష్టించిన వాడయాడు—

ఎక్కువగా నటవాంఛని పెంపొందించుకోవాలన్న తహతహమీదే ఉంది. చిత్రాల్లో నటించాలన్న కుతూహలం ఎంతో ఉండతనికానాడు. గూడవల్లి రామబ్రహ్మం రైతుబిడ్డ



నాగేశ్వరరావు వజ్రోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా తీయబడిన ఛాయాచిత్రం. ఆంధ్రముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి, ఆంధ్రా హీరో నాగేశ్వరరావు, ఆంధ్రాక్షిపాల్ మునిస్వామి నాగయ్య, మెద్రాస్ ముఖ్య మంత్రి కామరాజ నాడార్, రంగారావు ప్రభృతులు.



మాలాలంకృతులైన మంత్రులు నీలం సంజీవరెడ్డికీ, కామరాజ నాడార్‌కీ- నవ్వుముఖంతో నమస్కారాన్ని ఆహ్వానాన్ని చెప్తున్న విజయా అధినేత నాగిరెడ్డి, హాస్యనటుడు రేలంగి,చక్రపాణి, లింగమూర్తి, ముక్కామల, ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కృష్ణ మొదలైనవాళ్లు సంతోష సంరంభాలు

*

ఫొటోలు: స్టిల్ కెమెరామెన్ నాగరాజారావు సౌజన్యంతో— (జమీన్ రైతుకి ప్రత్యేకం.)

చిత్రాన్ని తీస్తున్న రోజులవి. తనూ ఒక రైతుబిడ్డ కాబట్టి అందులో తనకు అవకాశం దొరకదా అన్న ఆశతో ప్రయత్నించడం- నాగేశ్వరరావు విఫల మనోరథుడవడం జరిగింది. ఆనాటి విఫలత్వంమీదనుంచే ఫలత్వానికి పునాదిపడిందని ఎవ్వరూ గ్రహించలేరు కదా.

నాగేశ్వరరావు అన్నయ్య అతన్ని నటుడుగా ప్రవేశపెట్టడానికి,అటకలో అతన్ని .



వజ్రోత్సవ మండపంమీద ప్రార్థన చేస్తున్న సుశీల, జిక్కి, లీల, ఘంటసాల.

ప్రధానన్యాయమూర్తి పి. వి. రాజమన్నార్, నాగేశ్వరరావు, మంత్రులు సంజీవరెడ్డి, కామరాజ నాడార్, ఆంధ్రాయూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కృష్ణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సత్యనారాయణరాజు ఆహ్వానితుల ఎదుట మండపంమీద నిలబడి వున్నారు.

## రైలు పెట్టిలో అదృష్టదేవత

నాటకం అయిపోయింతర్వాత మిత్రులతో ఇంటికి వచ్చేస్తున్నాడు నాగేశ్వరరావు. ఆ రైలు పెట్టెలో స్వర్గీయ ఘంటసాల బలరామయ్య ప్రయాణం చేస్తుండడం — తెలుగు చిత్రపరిశ్రమకే అదృష్టంఅని చెప్పాలి. సీతారామజననం చిత్రాన్ని తియ్యడానికి మొదలు పెట్టిన ఆరోజుల్లో క్రొత్తముఖంకోసం ఎంతో తహ తహావుంది. తత్ఫలితమే నాగేశ్వరరావు చిత్రరంగప్రవేశం అయింది. సీతారామజననం చిత్రంలో శ్రీరాముడుగా ఆంధ్ర ప్రజానీకానికి సాక్షాత్కరించాడు. కోధనాచల స్టూడియోలో షూటింగ్ సమయంలో నాగేశ్వరరావుని చూచినవాళ్ళు అతను ఉజ్వల భవిష్యత్తుని అందుకుంటాడని అంచనా వేశారు. నిజమని బులావు చేసుకున్నాడతను.

## అదృష్టం వెతుక్కుంటూ వచ్చింది

జానపదచిత్రం " మాయలోకం " లో నాయక పాత్రధారికోసం గూడవల్లి రామబ్రహ్మం ఆలోచిస్తున్న రోజులవి. ఆచిత్రంలోని నాయకుని గుణగణాలను, లక్షణాలను వివరిస్తూ పత్రికల్లో ప్రకటనచేశారు రామబ్రహ్మం. నిత్యం ఏదో క్రొత్తదనాన్ని వెతుకుతుండే ఆయన కళ్ళకు ఒక కన్నడ యువకుడు దొరికాడు. అతన్నే హీరోగా బుక్ చేశారు. ఇంతలో ఆయనకళ్ళు నాగేశ్వరరావుమీద పడ్డాయి. అవి మళ్ళిపోకుండా అలానే నిలిచిపోయాయి, ఆ కన్నడ యువకుని తొలగించి నాగేశ్వరరావునే నాయకుణ్ణిచేశారు. స్వర్గీయ

—కొరవ 4 పేజీలో

## రైతుబిడ్డగా నాగేశ్వరరావు

నాగేశ్వరరావు, విద్యాధికుడు కాలేకపోయాడు. రైతుబిడ్డగా పుట్టి పెరిగినవాడికి విద్యాభ్యాసని పొందే అంత అవకాశం లేకపోయింది. అందులోనూ అతని భ్యాస.

పూరి వికసించిన పూమందని చెయ్యడానికి ఎంతో కృషిచేశాడు, ప్రోత్సాహాన్నిచ్చాడు, ఉత్సాహాన్ని పోశాడు. అదే ఉగ్గయి నాగేశ్వరరావుని ఇంతటి చిరంజీవిని చేసింది. అంత మంచి అన్నయ్యని అభినందించకుండా ఉండేన్నారా?


# మేఘాల్లో మెఱుపుతీగెలు

ఔరంగాబాద్ సిల్కు చీరెలు
నైలాన్ జరీ యెంబ్రాయిడరీ
బెనారస్ టిష్యూ చీరెలు
జర్సీ నైలాన్ క్రేప్ చీరెలు
కెమికల్ జార్జెట్ చీరెలు
బెనారస్ జార్జెట్ చీరెలు

లక్ష్మీస్టోర్సు

(Specialists in Silks)

చిన్నబజారు — నెల్లూరు


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot PowerPress, 170, Thipparajuvari St, Nellore.